
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
గురువారం | జనవరి 16, 2025 | www.navatelangana.com



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా అభివృద్ధి నిధులు మంజూరు కాకపోవడంతో ఎమ్మెల్యేల గ్రాఫ్ రోజురోజుకు పడిపోతుంది. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజలకు హామీలు అమలు కాకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఒకపక్క హామీలు అమలు కాకపోవడం, మరోపక్క నియోజకవర్గాలకు నిధులు మంజూరు కాకపోవడంతో ఎమ్మెల్యేల గ్రాఫ్ పూర్తిగా పడిపోయింది. కనీసం నామినేటెడ్ పదవుల్లో కూడా కింది స్థాయి నాయకులకు పదవులు ఇప్పించలేకపోయారనే అపవాదు మూటగట్టుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అధికార పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యే పనితీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ నేపథ్యంలో రాబోయే స్థానిక సంస్థల్లో గెలుపుపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. తమ అనుచరులను ఎలా గెలిపించుకోవాలో తెలియక ఎమ్మెల్యేలు తలలు పట్టుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలంటేనే ప్రజా ప్రతినిధులు బెంబేలెత్తిపోతున్నారు.

భయం..భయం

పడిపోతున్న ఎమ్మెల్యేల గ్రాఫ్

- జాడ లేని రూ.50కోట్ల నిధులు
- ఏడాది గడిచినా మంజూరు కాని నిధులు
- నామినేటెడ్ పదవుల్లోనూ నిరాశే...
- స్థానిక పోరంటేనే జంకుతున్న నేతలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నియోజకవర్గానికి రూ.50కోట్ల నిధులు కేటాయిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. ఆ నిధులతో గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీ, వీధి దీపాలు, ఇతర మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేసి గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచనలు చేశారు. కాని పదవి చేపట్టి ఏడాది గడిచినా ఇప్పటివరకు నిధులు మంజూరు కాకపోవడంతో అభివృద్ధి పనులు పడకేశాయి. ఎమ్మెల్యేలకు ప్రతి సంవత్సరం ఏడాదికి కోటి రూపాయలు చొప్పున స్టేట్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కింద నిధులు మంజూరవుతున్నా ఆ నిధులు ఏ మాత్రం సరిపోవడం లేదు. ఇతర నిధులు రాకపోవడం కారణంగా గ్రామాల్లో ఒక్క రూపాయి అభివృద్ధి పనులు చేయకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసహనం నెలకొంది. స్థానిక ఎమ్మెల్యేలు శుభకార్యాలు, చావులకు, ఇతర ఫంక్షన్లకు స్వచ్ఛంద సంస్థ కార్యక్రమాలకు హాజరవుతూ కాలం వెళ్లదీస్తున్నారు.

భయపడుతున్న ఎమ్మెల్యేలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలు ఉండగా 11 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచారు. సూర్యాపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ తరుపున మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి స్వల్ప మెజారిటీతో గెలిచారు. కాగా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పదవిలో ఉన్నప్పటికీ జిల్లా అభివృద్ధికి నోచుకోవడం లేదు. రోడ్లు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు సొంత నియోజకవర్గాలపైనే దృష్టి పెట్టారు. నిధులను వారి నియోజకవర్గాలకే కేటాయించుకుంటూ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సతీమణి ప్రాతినిధ్యం వహిస్తున్న కోదాడ నియోజకవర్గానికి మాత్రమే నిధులు మంజూరవుతున్నాయి.మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు జయవీర్‌రెడ్డి సాగర్ ఎమ్మెల్యే గా ఉండడంతో జానారెడ్డి 9 శాఖలకు మంత్రి పదవులు అనుభవించారు. కుమారుల తరుపున అనుభవం ఆధారంగా నియోజకవర్గంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహిస్తూ అభివృద్ధి కోసం తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో నల్లగొండ, హుజూర్‌నగర్, కోదాడ, సాగర్ నియోజకవర్గాలకే నిధులు మంజూరు అవుతుండగా మిగిలిన తుంగతుర్తి, మిర్యాలగూడ, నకిరేకల్, దేవరకొండ, ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల్లో అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటివరకు ఒక్క అభివృద్ధి పనులు చేపట్టకపోవడంపై ప్రజలో తీవ్ర ఆసంతృప్తి నెలకొంది. కనీసం రాష్ట్రస్థాయిలో నియమించే నామినేటేడ్ పదవుల్లో కూడా తమ కింది స్థాయి నాయకులకు ఇప్పించుకోలేకపోయామనే భావన ఎమ్మెల్యేలో నెలకొంది. దీంతో ద్వితీయ శ్రేణి నాయకత్వంలో ఎమ్మెల్యేల పనితీరుపై తీవ్ర అసంతృప్తి నెలకొంది.

స్థానిక పోరంటేనే నేతలకు భయం

ఏడాది కాలంలో నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు చేపట్టకపోవడం, ఈ సమయంలోనే స్థానిక సంస్థలు ఎన్నికలు వస్తుండడంతో ఆయా ఎమ్మెల్యేలు భయపడుతున్నారు. ప్రభుత్వంపై అసంతృప్తి, అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో ఎమ్మెల్యేలపై వ్యతిరేకత రోజురోజుకు పెరుగుతుండడంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అనుచరులను ఎలా గెలిపించుకోవాలో అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికప్పుడు ఎన్నికలకు వెళ్తే ఘోర పరాభవం ఎదురుకాక తప్పదని మదనపడుతున్నారు. పైగా ద్వితీయ శ్రేణి నాయకత్వంలో కూడా ప్రభుత్వం, ఎమ్మెల్యేల పనితీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. దీంతో రానున్న స్లానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గడ్డుకాలం ఎదురయ్యే పరిస్థితి ఉంది. జనవరి 26 తర్వాత రైతులకు రైతు భరోసా తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో వాటిపైనే ఎమ్మెల్యేలు ఆశలు పెట్టుకున్నారు. ఈ పథకాలు సక్రమంగా అమలు అయితే కొంతమేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉపయోగం ఉంటుందని ప్రజా ప్రతినిధులు అభిప్రాయం పడుతున్నారు.

పంపిణీకి నోచుకోని కల్యాణ లక్ష్మి చెక్కులు

పేదింటి ఆడబిడ్డకు ప్రభుత్వ అందించే ఆర్థిక చేయుట కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీకి నోచుకోవడం లేదు. సంక్షేమ పథకాలలో కీలకంగా ఉన్న కల్యాణ లక్ష్మి పథకం ప్రజాప్రతినిధుల, అధికారుల అలసత్వం కారణంగా పెద్ద ఎత్తున చెక్కులు కార్యాలయంలో ములుగుతున్నాయి. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు తయారై నెలరోజులు గడిచినప్పటికీ పంపిణీకి నోచుకోవటం లేదు. మిర్యాలగూడ నియోజవర్గంలో ఐదు మండలాల్లో గాను 529 చెక్కులు పెండింగ్లో ఉన్నాయి. మిర్యాలగూడ పట్టణం మండలంలో 234, దామరచర్ల లో 122 మాడుగుల పల్లెలో 89 వేములపల్లిలో 52, అడవిదేవుల పల్లి లో 32 చెక్కులు పంపిణీ కోసం సిద్ధంగా ఉన్నాయి. స్థానిక ఎమ్మెల్యే టైం ఇవ్వకపోవడంతో పంపిణీకి నోచుకోవడం లేదు. దీంతో చెక్కుల కోసం ఎదురుచూసే పేదింటి ఆడపడుచులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెండ్లి అయి ఏడాది గడుస్తున్నా చెక్కులు రాకపోవడంతో తల్లిదండ్రుల్లో అసంతృప్తి నెలకొంది.



సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు

రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రజా పోరాటాలకు పిలుపు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి
- నల్లగొండలో రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికోసం ప్రజా పోరాటాలకు పిలుపుఅని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. జనవరి 25నుంచి28వ తేదీవరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్న ఆ పార్టీ రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్లను బుధవారం పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్లో ఆయన ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25న ప్రజాప్రదర్శన బహిరంగ సభ సంగారెడ్డి లోని పీఎస్ఆర్ గ్రౌండ్స్‌లో ఉంటుందని, పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం వారి పక్షాన నికరంగా నిలబడే పోరుకెరటం సీపీఐ(ఎం) అని అన్నారు.. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచినా ప్రజల సమస్యలు మాత్రం తీరలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. జిల్లాలో ఉన్న డిండి ఎత్తిపోతలు నక్కలపల్లి గండి, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి సుమారు నాలుగు లక్షల ఎకరాలకు నీరు నుంచే ప్రాజెక్టులను పట్టించుకోలేదన్నారు. నిరంకుశంగా పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించి ఆరు గ్యారెంటీలు, అనేక వాగ్దానాలు నమ్మి ప్రజలుకాంగ్రెసు గెలిపిస్తే ప్రభుత్వం మారింది తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. పేదలు తలదాచుకోడానికి జానెడు జాగా లేక అల్లాడిపోతుంటే ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేసింది సీపీఐ(ఎం) నేటికీ అనేక జిల్లాల్లో పోరాడుతున్నదన్నారు. ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని నిలదీసిందన్నారు. లగచర్లలో ప్రజల పక్షాన నిలిచి విజయం సాధించిందన్నారు. గిరిజనులకు వెన్నుదన్నుగా నిలిచి పోడు సాగుదారు హక్కు పత్రాల సాధన పోరాటంలో అగ్రభాగాన నిలిచిందన్నారు. కార్మిక హక్కులరక్షణ కోసం, రైతాంగానికి ఇచ్చిన హామీల అమలు కోసం, వ్యవసాయ కూలీల, అసంఘటితరంగ కార్మికుల కనీస వేతన చట్టాల అమలు కోసం, ప్రజలను సమీకరించి ఉద్యమాల సారథిగా సీపీఐ(ఎం) నిలబడిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేస్తామని ప్రకటించి సంవత్సరకాలం పూర్తి చేసుకుందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా డిండి ప్రాజెక్టుకు డిపిఆర్ అమలు చేస్తూ ప్రకటించిందన్నారు. సీపీఐ(ఎం) పోరాట ఫలితంగా నేడు డిండి ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతున్నాయని వెంటనే పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మూసీ ఆయకట్టు సుమారు 70 వేల నుంచి లక్ష ఎకరాలు ఉంటుందని ప్రభుత్వం మూసీ ప్రాజెక్టుకు బడ్జెట్ కేటాయింపులు చేస్తామని ,మురికిని తొలగించి మంచినీటిని అందిస్తామని ప్రకటించడం పట్ల స్వాగతిస్తున్నామని చెప్పారు. నల్లగొండ జిల్లాలో విషపు నీటిని పారదోలి, గోదావరి, కృష్ణ జలాలతో మూసీ నదిని అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాల అనంతరం ప్రభుత్వం స్పందించి గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను కేటాయిస్తామని ప్రకటించిందన్నారు.. వెంటనే అర్హులైన లబ్ధిదారులకు గుర్తించి ఇండ్లను కేటాయించి లబ్ధిదారులకు ఇండ్లలోకి పంపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేద బడుగు బలహీన వర్గాలకు ఇంటి నిర్మాణాలు చేపట్టి ఇస్తామని ప్రకటించిందన్నారు. మొదటగా స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం చేసి ఇస్తామని చెబుతున్నారు, స్థలం లేని పేదల ను సైతం గుర్తించి వెంటనే స్థలాలను కేటాయించి ఇంటి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.రైతు రుణమాఫీ రాష్ట్రంలో 42 లక్షల రైతులకు చేస్తామన్నారు. ఇప్పటికీ కేవలం 22 లక్షల రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని చెప్పారు. 400 కోట్లు మంజూరు చేసినట్లు చెబుతున్నప్పటికీ ఎక్కడ అమలు జరిగినట్లు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు ఇప్పుడు ఉపాధి హామీలో 20 రోజులు పని చేసిన వారికే ఇస్తామని నిబంధనలు పెడుతున్నారన్నారు.



భూమిలేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలనికోరారు.కేంద్రంలో మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాలను నయా ఉదారవాద విధానాలను చాలా వేగవంతంగా అమలు చేస్తూ కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నదన్నారు. అంబానీ ఆ దానిలో సర్కార్గా మోడీ సర్కార్ మారింది ఇందులో భాగమే ఆదాని లంచాల బాగోతం ప్రజల్ని ఇక్కట్ల పాలు చేస్తూ అసమానతలు పెంచుతుందన్నారు.వికసిత భారత్ అంటూ అందమైన పదాలు చెబుతూప్రజలను సమస్యల ఊబిల్లో ముంచేస్తున్నదన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు దోచి పెడుతున్నదన్నారు. మీడియానుచెప్పు చేతల్లో పెట్టుకొని ప్రజల సమస్యలు చర్చనీయాంశం కాకుండా చేస్తున్నదన్నారు.. అందుకే మన సమస్యలు పరిష్కరించబడాలంటే ఉద్యమాలు, పోరాటాలే మార్గమన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజాసమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు..అన్ని వర్గాల ప్రజల్లో క్రమంగా అసంతప్తి పెరుగుతున్నదని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో ఒకటి రెండు అమలుచేసి మిగతా సమస్యల గురించి మీనమేషాలు లెక్కిస్తున్నదని విమర్శించారు .రైతులు, కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో తాత్సారం చేస్తున్నదన్నారు. 'ఆర్థిక విధానాల్లో మాత్రం బిజేపి, కాంగ్రెస్ పార్టీలకు తేడా కనపడటంలేదన్నారు. మతోన్మాదంపై అవకాశవాద వైఖరితో ఉంటున్నదన్నారు.. కేంద్ర వివక్షపై గానీ, బీజేపీ విభజన రాజకీయాలపై గానీ మెతకగా. వ్యవహరిస్తున్నదన్నారు.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పరస్పరం ఆరోపణలు, ప్రత్యారోపణలు తప్పప్రజల మధ్య విద్వేషాలు సష్టిస్తున్న బీజేపీ ప్రమాదాన్ని విస్మరిస్తున్నారన్నారు.. విద్యార్థి, యువజన, మహిళ, వత్తిదారులు, వ్యవసాయ కూలీలు, రైతులు, అసంఘటితరంగ కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు, మహిళలు, మైనారిటీలు అన్ని రంగాల ప్రజల సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలకు సారథ్యం వహించి సీపీఐ(యం) నడుపుతున్నదన్నారు. ప్రజల మధ్య సామరస్యపూరిత వాతావరణాన్నిదెబ్బతీసే మతోన్మాదంపై నికరంగా పోరు సలుపుతున్నదని, లౌకిక ప్రజాస్వామ్య భారతం కోసం పాటుపడుతున్నదన్నారు. ప్రజలు, ప్రజాతంత్రవాదులు, లౌకిక వాదులు, మేధావులు ప్రతి ఒక్కరూ సీపీఐ(ఎం)కు చేదోడుగా నిలుస్తూ లౌకిక ప్రజాస్వామిక విలువల రక్షణకు పాటుపడాలని ప్రజా ఉద్యమాలకు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీరాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం, పాలడుగు నాగార్జున , వి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళి, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.




ముగ్గులు సంస్కృతికీ,సాంప్రదాయాలకు చిహ్నాలు

- రైతు సంఘం మహిళ రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల

నవతెలంగాణ -నకిరేకల్

సంక్రాంతి పండుగ కు మహిళలు వేసే రంగవల్లులు మన సంస్కృతికి, సంప్రదాయాలకు చెరిగిపోని చిహ్నాలుగా సమాజంలో మంచి గుర్తింపు ఉందని రైతు సంఘం మహిళా రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల పేర్కొన్నారు. మండలంలోని కడపర్తి గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల ఇంకా వివక్ష కొనసాగుతుందని, వారిని రెండవ తరగతి పౌరులుగా గుర్తిస్తున్నారన్నారు. మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు, దాడులు, హత్యలు కొనసాగుతున్న ప్రభుత్వాలు వాటిని అరికట్టడంలో విఫలమయ్యాయని విమర్శించారు. సమాజంలో మహిళలకు సరైన రక్షణ లేదన్నారు. చట్టబద్ధంగా మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించినప్పుడే మహిళల పట్ల పాలకులకు చిత్తశుద్ధి ఉందని రుజువు అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఆకుల భాస్కర్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గింజల లక్ష్మి, మండల సహకార కార్యదర్శి గురిజ స్వరూప, పార్టీ శాఖ కార్యదర్శి గజ్జి రామచంద్రయ్య, నాయకులు భూపతి వెంకన్న, పుణ్యమూర్తివెంకన్న, సైదమల్లు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-నకిరేకల్

సంక్రాంతి పండుగ సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. బుధవారం విజేతలకు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మెన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, ప్రముఖ వైద్యురాలు సుష్మ శ్రీ, వాసవి క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గుర్రంపోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ తనిఖీ

- విధులకు డుమ్మా కొట్టిన ఎనిమిది మంది ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

గుర్రంపోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందస్తు అనుమతి లేకుండా గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది మొత్తానికి మొత్తం విధులకు గైర్హాజరు కావడంపై ఆగ్రహించిన కలెక్టర్ వైద్య సిబ్బంది అందరిని ఉద్యోగం నుంచి తొలగించడం, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుండి సస్పెండ్ చేశారు. ప్రభుత్వం బుధవారం ఎలాంటి సెలవును ప్రకటించనప్పటికీ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తో సహా ఎవరు విధుల్లో లేరు. బాధ్యత లేకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మొత్తం ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం శోచనియమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం హెల్త్ అధికారి హరిలాల్ మాత్రం ఉపనియామకంపై ఇతర చోట పనిచేస్తున్నారు. కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న ఫార్మసిస్టు శ్యామ్, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధవి, అటెండర్



శ్రీనివాస్, అటెండర్, అరుణ జ్యోతి, అటెండర్ ఎల్లమ్మ లను ప్రభుత్వ ఉద్యోగాల నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. అలాగే అటెండర్ లక్ష్మీనారాయణ, ఫార్మసిస్ట్ భాగ్యమ్మ రెగ్యులర్ ఉద్యోగులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే ప్రతి ఉద్యోగిపై ఇలాంటి చర్యలే తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నప్పటికీ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని గాలికి వదిలేసి సిబ్బంది మొత్తం గైర్హాజరు కావడం బాధాకరమని, అందువల్లనే అందరినీ ఉద్యోగాల నుంచి తొలగించడం, విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందిన ఘటన మంగళవారం సాయంత్రం మండల పరిధిలోని కొత్త బావి స్టేజి సమీపాన చోటుచేసుకుంది. ఎస్ఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం... గుడిపల్లి మండలం సూరపల్లి గ్రామానికి చెందిన మారేపల్లి ప్రేమ్ కుమార్ (27), చిలకమర్రి గ్రామ సమీపంలో గల విజయ వర్ధన్ కాటన్ మిల్‌లో సూపర్వైజర్‌గా పనిచేస్తున్నాడు. అదే మిల్లులో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన అర్జున్(30)తో కలిసి ప్రేమ్ కుమార్ బైక్ పై మండల పరిధిలోని టీవీఎస్ రెడ్డి కాటన్ మిల్లు వద్దకు పని నిమిత్తం వచ్చారు. అక్కడ పని ముగించుకొని తిరిగి బైక్ పై వెళ్తున్నారు. మార్గ మధ్యలో గల కొత్త బాయి స్టేజి సమీపాన ఉన్నే భారత్ పెట్రోల్ బంక్ మూలమలుపు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న లారీ బైకును బలంగా



ఢీకొట్టింది. బైక్ పై ఉన్న ప్రేమ్ కుమార్, అర్జున్ అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రేమ్ కుమార్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

యూత్ కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-చిట్యాల

మండలం లోని ఏపూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు అధ్యక్షుడుగా గుమ్మి నరేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు వలిగొండ యాదగిరి, ప్రధాన కార్యదర్శి మన్నే సురేష్, కోశాధికారి మందుల శివకుమార్, సలహాదారుడిగా సుర్గి కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సుర్గి లింగస్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు బండ శేఖర్, బండ మహేష్, తాటి సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి నాలుగు పథకాలు అమలు

- సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కొత్త పథకాలు ఈనెల 26 నుంచి మిర్యాలగూడ డివిజన్‌లో అమలు చేస్తున్నట్లు సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ తెలిపారు. బుధవారం సాయం త్రం తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాలుగు పథకాలకు అవసరమైన కార్యాచరణ పూర్తి చేసినట్లు తెలిపారు. తొలుతగా ఇందిరమ్మ ఇండ్ల కింద 1.14లక్షల దరఖాస్తులను అర్హతగా గుర్తించామని, వీటిలో వితంతువులు, వికలాంగులు, ఇతర నిబంధనలకు అనుగుణంగా ప్రాధాన్యతనిచ్చి అర్హులను గుర్తిస్తామన్నారు. అర్హుల జాబితాలను గ్రామ సభ ముందు పెట్టి ప్రజల ఆమోదం తెలిపిన తరువాత అర్హులుగా ప్రకటిస్తామన్నారు. రెండవ పథకంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తున్నామని, భూమి లేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12వేల ఆర్థిక సహాయం అందచేయనున్నట్లు తెలిపారు. ఉపాధిహామీజాబ్ కార్డు పొంది ఉండి గత ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజుల పనిదినాలను కుటుంబంలో ఒకరైనా పనిచేసి ఉండాలని, వారికి మాత్రమే ఈ పథకం కింద అర్హులుగా గుర్తిస్తామన్నారు. భూమాత సైట్‌లో పొందుపరిచిన భూముల వివరాల ఆధారంగా సాగులో ఉన్న, సాగుకు అవకాశం ఉన్న భూములకు మాత్రమే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి వారికి మాత్రమే భరోసా కింద ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. నేటి నుంచి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరుగుతుందని, 21 నుంచి 24వరకు గ్రామసభల ద్వారా పథకానికి అర్హులను గుర్తించి లబ్ధిదారులుగా ఎంపిక చేస్తామన్నారు.తెల్లరేషన్‌కార్డుల జారీ విషయంలో ఇప్పటికే ఇంటింటి సర్వే పూర్తయిందని జిల్లా వ్యాప్తంగా 80వేల దరఖాస్తులు ఉన్నాయని, డివిజన్‌లో 8వేల దరఖాస్తులు ఉంటాయని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్‌కార్డు కావాలని దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో పొందుపరచామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంవత్సరానికి రూ.1.50లక్షల ఆదాయం, పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షల వరకు పరిమితి విధించామని, మూడున్నర ఎకరాల్లో సాగు భూమి ఉన్నా, ఐదు ఎకరాల్లో వ్యవసాయేతర భూమి ఉన్నా, కారు ఉన్నా రేషన్‌కార్డుకు అర్హత ఉండదన్నారు.



దరఖాస్తులకు నేడే చివరి అవకాశం

దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో ఇండ్లు, భూములు కోల్పోయిన నిర్వాసితుల కుటుంబాలకు ఉద్యోగాల కోసం నేటి వరకు దరఖాస్తు చేసుకునేందుకు చివరి అవకాశం ఇస్తున్నామని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ తెలిపారు. పవర్ ప్రాజెక్టు కింద 133 మంది ఇండ్లు కోల్పోయినట్లు గుర్తించామని,ఇందులో 116 మంది పేర్లతో కూడిన జాబితాను ఉద్యోగాల కోసం తెలంగాణ జెన్‌కో బోర్డుకు పంపినట్లు తెలిపారు. ఒకరు పరిహారం తీసుకుంటామని చెప్పారని, మిగిలిన 16 మందికి వారసత్వం సరిగా లేని కారణంగా ఆలస్యమవుతుందని, వారి పేర్లను కూడా బోర్డుకు పంపినట్లు తెలిపారు. పవర్‌ప్లాంట్‌లో భూములు కోల్పోయిన వారు 525 కుటుంబాలు ఉన్నాయని ఇందులో 400 కుటుంబ సభ్యులు తమ వారసత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకున్నారని, మరో 125 మంది కుటుంబసభ్యుల పేర్లు ఇప్పటివరకు రాలేదన్నారు. మిగిలిన వారు కూడా గురువారం నాటికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు సుమారు 225 మందిని నిబంధనలకు అనుగుణంగా అర్హతగా ఉన్నారని, పూర్తి స్థాయిలో దస్తావేజులు సమర్పించారని అన్నారు. సుమారు 80 మంది అవార్డు జాబితాలో ఎవరి పేర్లు సరిగా లేవన్నారు.ఈ సమావేశంలో తహసీల్దార్ హరిబాబు తదితరులు ఉన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

సంక్రాంతి వేడుకలను కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఉన్నటువంటి ఆయా గ్రామాల్లో గత మూడు రోజులుగా ప్రజలు భోగి, మకర సంక్రాంతి, కనుమ వంటి వేడుకలను నిర్వహించుకొని ఒకరికొకరు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో మహిళలు, చిన్నారులు వేకువ తెల్లవారుజామున లేచి తమ ఇంటి ఆవరణలో వాకిట్లో రంగురంగుల ముగ్గులను ఏర్పాటు చేసి అట్టి ముగ్గులలో పేడతో చేసినటువంటి గొబ్బమలను పెట్టి పాడి పంటలు బాగా పండి ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని వేడుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో చిన్నారులు యువకులు ఆకాశంలో గాలిపటాలను ఎగురవేస్తూ ఆటపాటలతో ఘనంగా సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు.



సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నూతనకల్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాస గృహానికి మంగళవారం తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ వెళ్లి సీఎంకి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో ఉన్న సమస్యలను వివరించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని వివరించినట్లు పేర్కొన్నారు. గత పాలన కాలంలో అన్ని రంగాలలో వెనుకబడిన మా నియోజకవర్గానికి ప్రత్యేక నిధుల కేటాయించి సమగ్ర అభివృద్ధి కోసం సహకరించాలని కోరినట్లు తెలిపారు.



ఎస్సైగా వెంకటేశ్వర్లుకు పదోన్నతి

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పులి వెంకటేశ్వర్లు ఎస్ఐగా పదోన్నతి పొందారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఉన్నతాధికారులు ఎస్ఐగా ఉత్తర్వులు అందజేశారు. కోదాడ మండలం గుడిబండకు చెందిన పులి వెంకటేశ్వర్లు పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ అంచెలంచలుగా పదోన్నతులు పొంది ఎస్సైగా ఎదిగారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందరి సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. పదోన్నతి రావడం ఎంతో ఆనందంగా ఉన్నదని ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా వెంకటేశ్వర్లు ఎస్సైగా పదోన్నతి పొందడం పట్ల పలువురు మిత్రులు బంధువులు పోలీసు శాఖ ఉద్యోగులు వెంకటేశ్వరులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.



ముగ్గుల పోటీలు మహిళల్లో సృజనాత్మకతను వెలికితీస్తాయి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

ముగ్గుల పోటీలు మహిళల్లో సృజనాత్మకతను వెలికి తీస్తాయని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని 10వ వార్డులో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు పంపిణీ చేసి మాట్లాడారు. మహిళలు వంట గదికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండి మహిళలు అభివృద్ధి చెంది స్వయం శక్తితో నిలబడాలన్నారు. గతంలో మహిళలు బయటికి రాని రోజుల్లో మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ వంటి ఎంతో మంది చేసిన పోరాటాల వల్ల నేటి మహిళలకు ఈ మాత్రం హక్కులు ఉన్నాయన్నారు. నేటి మహిళలు మహిళా సమస్యల పై అవగాహన కలిగి ఉండి ఆ సమస్యల పై పోరాటాలకు ధైర్యంగా ముందుకు రావాలి అనిపిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, వట్టేపు సైదులు, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తంగెళ్ల వెంకట చంద్ర, మద్దెల జ్యోతి, నాయకులు రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, శాఖ కార్యదర్శి దుగ్గి వేణు కౌన్సిలర్ త్రివేణి, డైరెక్టర్ ఇందిరాల లక్ష్మి, పాశం వెంకట నారాయణ, ఇందిరాల శ్రీను, ఇందిరాల నరసింహ, ఇందిరాల రాము, న్యాయ నిర్ణేతలు పద్మ కుమారి, పబ్బతి స్రవంతి, రేపాకుల కోటయ్య, దుగ్గి వర్మ, కొప్పుల రాంరెడ్డి, రేపాకుల చంద్రశేఖర్, దుగ్గి సాయి, వర్మ, గూడేపు గోపి పాల్గొన్నారు.



సాగు చేయని భూములను క్షేత్ర స్థాయి పరిశీలనలో గుర్తించాలి

- సాగు చేయు భూములకే రైతు భరోసా
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట

సాగు చేయని భూములను క్షేత్ర స్థాయి పర్యటనలలో గుర్తించి వారిని రైతు భరోసా పథకానికి అనర్హులుగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యా లయంలో గురువారం నుంచి గ్రామాల వారీగా జరిగే క్షేత్ర స్థాయి పర్యటనల వివరాలను ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయం చేసుకుంటూ జనవరి 16 నుండి 20 వరకు గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తూ సర్వే నెంబర్ ప్రకారం సాగు చేయని భూములను గుర్తించాలన్నారు. సాగు చేయని భూ ములలో రాళ్లు, గుట్టలను సర్వేయర్ ద్వారా వివరాలు సేకరించాలని కోరారు. పట్టణంలో లే అవుట్‌లు, నాలాగా మార్చిన భూములను, ఇండస్ట్రీ లకి సంబంధించిన వివరాలను మున్సిపల్ కమిషనర్ ద్వారా సేకరించాలని సూచించారు. సాగు చేయని భూముల వివరాలను జనవరి 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో తెలియపర్చి వారిని రైతు భరోసా పథకం కు అనర్హులుగా గుర్తించాలని సూచించారు.తదుపరి సాగు చేసే ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.12,000 రైతు భరోసా పథకం క్రింద ప్రభుత్వం అందెజెస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి , డిప్యూటీ తహసీల్దార్ సుక్మీద్దీన్, మండల వ్యవసాయ అధికారి సందీప్, సర్వేయర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రంలోని ఆనంతారం మోడల్ స్కూల్లో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో 100 సీట్లు, 7వ తరగతి నుంచి 10వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, విద్యార్థులు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజీవ్ కుమార్ తెలిపారు. జనవరి 6 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 13న పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని 7వ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి సా యంత్రం 4 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలి పారు. తమ పాఠశాలలో ప్రత్యేక అర్హతలు కలిగిన మరియు అనుభవజ్ఞులైన బోధనా అధ్యాపకులు, సు సంప న్నమైన ప్రయో గశాలలు (భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్షశాస్త్రం మరియు జంతుశాస్త్రం), ఇంగ్లీష్ ఎన్రిచ్మెంట్ ప్రోగ్రామ్, విశాలమైన తరగతి గదులు, సీసీటీవీ నిఘాలో తరగతి గదులు, పిల్లల సమగ్ర అభివృద్ధిపై దృష్టి, నిపుణులచే ప్రేరణ తరగతులు కెరీర్ ఓరియంటేషన్ సెషన్, ఎన్ఎమ్ఎమ్ఎస్ కోసం ఓరియంటేషన్ తరగతులు, బాలికల భద్రతపై ప్రత్యేక దృష్టి, కళాశాలకు అనుబంధంగా ఉన్న బాలికల హాస్టల్, విశాలమైన ఆటస్థలం, మధ్యాహ్న భోజన కార్యక్రమం, ఉచిత పాఠ్య పుస్తకాలు ఉచిత యూనిఫారాలు, 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ కోసం ప్రత్యేక తరగతులు, కంప్యూటర్ ల్యాబ్, కంప్యూటర్ తరగతులు, నీట్ ఎం సెట్‌లపై ఆన్‌లైన్ తరగతులు, ప్రాక్టీస్ పరీక్షలు, ప్రతి సంవత్సరం ఎక్స్‌పోజర్ సందర్శన లాంటి ప్రత్యేక సౌకర్యాలు కలవని కావున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు.



భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12వేలు ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వెయ్యిల రూపాయలు వెంటనే విడుదల చేయాలని, అందుకు అన్ని సంఘాలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు అంజపల్లి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మికులు-పాలకుల వాగ్దానాలు-సంక్షేమ పథకాల అమలు అనే అంశంపైనిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 100 రోజులు పని పొందిన కుటుంబాల ఆధార కార్డు, పట్టాదారు పాస్ బుక్ ఆధారంగా రూ.12 వేల పథకానికి ఎంపిక చేయబోతున్నట్టుగా వార్తలొస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లబ్దిదారులను కుదించేందుకు కుట్ర జరుగుతుందన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాలతో, అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు కలిగిన వారితోపాటు వలస కార్మికులను, కూలి పని చేసుకుని బతికే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కొత్తగా జాబ్ కార్డులివ్వి, పనిదినాలు కల్పించాలని కోరిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులలో జాబ్ కార్డు పేరుతో ఆన్లైన్ పేరుతో రూ.12 వేల పథకాన్ని కుదించి లబ్దిదారులను తగ్గించాలని చూస్తున్నారని విమర్శించారు. ఐదు పది గుంటలు భూమి ఉన్న పేదలను కూడా ఈ పథకానికి అర్హులుగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. 12 వేల రూపాయల సాధన కోసం రానున్న కాలంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తీసుకోవు పోరాటాల్లో అందరం ముందు ఉండాలని కోరారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, సీఐటీయు మండల కన్వీనర్ బొజ్జ శీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పులసరి వెంకట ముత్యం, నాయకులు బత్తుల శీను, రవి, పోలేపాక మధు, కాసం కృష్ణారెడ్డి, పులుసు సోమనారి, పెద్దింటి జగన్, ఉప్పుల రమేష్, బత్తుల తిరుమలేష్, కుసు పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



కాలువలు పారవు..... పంట పొలాలు పండవు

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య

నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేఖ విధానాల వలన తుంగతుర్తి ప్రాంతంలో కాలువల్లో నీళ్ల చివరి దాకా పారే పరిస్థితి కనుచూపు మేరలో కనిపించడం లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతాంగం పొలం పండించే పరిస్థితి లేదన్నారు. జనవరి1న కాల్వల్లో నీరు వదిలితే ఇంతవరకు చివరి వరకు నీరే చేరలేదు అన్నారు. కాలువ పారదు...పొలం పండదు అనే నిరాశావాదంలో రైతులు కొట్టు మిట్టాడుతూ ఉన్నారని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఈ సీజన్‌లో కాల్వల్లో నీరు గలగలా నీరు పారుతూ చెరువులన్ని జల జలా మత్తడి దునికిన దృశ్యాలను గుర్తుకు తెచుకుంటూ రైతాంగం నెత్తి, నోరు బాదు కుంటూ బాధలు దిగమింగే పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. వర్షాకాలం సీజన్‌లో వరుణ దేవుడు కరుణిస్తే చెరువులు నిండి పంటలు పండితే, కాళేశ్వరంతో సంభందం లేకుండా కోటిన్నర మెట్రిక్ టన్నుల దాన్యాన్ని పండి ంచామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ఈ యాసంగి పంటలకేందుకు నీరు సరిగా ఇవ్వలేక పోతున్నారని అన్నారు.ఇప్పటి వరకు ఏ కాలువలో కూడా చివరి వరకు నీరు అందడం లేదని, ఒక్క మైనర్‌కు కాని, సబ్ మైనర్ కాలువలకు కాని నీరు రాలేదని అన్నారు. మేడిగడ్డ కూలిందనే సాకు చెప్పి గోదావరి నీరు ఆపకుండా అన్నారం సుందిళ్ల.. రిజర్వాయర్ల వద్దలారీల కొద్ది అక్రమ ఇసుక బేరం సాగిస్తున్న ప్రభుత్వం.. మంత్రులు వారి అనుయాయులు రైతంగాం పంటలు ఎండి బాధ పడుతుంటే ఏం జవాబు చెప్తారని ప్రశ్నించారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్ పాల్గొన్నారు.



సెల్ ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరం

- ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

నవతెలంగాణ-సూర్యాపేట

సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చాలా ప్రమాదక రమని మీ కుటుంబానికి మీ అవసరం ఉందని ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద సెల్ ఫోన్ డ్రైవింగ్ పై వాహనదారులకు అవగాహన కల్పించి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని పేర్కొన్నారు. సెల్‌ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని,వాహనాలు వేగంగా నడిపి ప్రమాదాలకు గురికావద్దని కోరారు. రహదారి నిబంధనలు ఉల్లఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సు రద్దు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఫోన్ మాట్లాడుతున్న సమయంలో అకస్మాత్తుగా ఎదురుగా ఏదైనా వాహనం వస్తే డ్రైవింగ్ చేస్తున్న వారు నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ తో వాహనదారులు ప్రాణాల పైకి తెచ్చుకుంటున్నారని ఎస్ఐ ఆవేదన వ్యక్తం చేశారు. మీ కుటుంబానికి మీ అవసరం ఉందని రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండి ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ సూచించారు.



సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదు

- ఎస్ఐ యం వీరన్న

నవతెలంగాణ-మద్దిరాల

సెల్ ఫోన్‌లో మాట్లా డుతూ వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఎస్ఐ యంవీరన్న అన్నారు. భద్రత మాస ఉత్సవాలలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ఆయన వాహన దారులకు సెల్ ఫోన్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ డ్రైవింగ్ చేసేవారు సెల్ ఫోన్‌ను వినియో గించకుండా ఉండి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకో వాలని అలాగే ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది క్రిష్ణ, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేత

- కుటుంబానికి అందజేసిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని విద్యానగర్ 45వ వార్డులో నివాసముంటున్న పేద ముస్లిం కుటుంబానికి చెందిన ఫయినుద్దిన్, రేష్మల కుమార్తె సీమ వివాహం ఈ నెల 23న జరుగనుంది. ఈ నేపథ్యంలో సీమ వివాహనికి అయ్యే ఖర్చులకు సహాయం చేయమని కుటుంబ సభ్యులు బుధవారం స్థానిక బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్‌ని నివాసంలో కలిశారు. స్పందించిన కృపాకర్ సీమ కుటుంబ సభ్యులకు రూ.10,000 నగదును వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ముస్లిం కుటుంబంలో వివాహం సందర్భంగా జరిపే ఖర్చులకు తనవంతు సహాయం చేస్తున్నట్లు చెప్పారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేదింటి ముస్లిం కుటుంబంలో ఆడ కూతురు వివాహం జరిపితే షాది ముబారక్ పథకం ద్వారా రూ.1లక్ష ప్రభుత్వం నుండి అనేక కుటుంబాలకు అందించారని గుర్తు చేశారు. వారికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా వార్డుకు చెందిన పలువురు గండూరి కృపాకర్‌ను అభినందించారు.



మున్సిపల్ చైర్మెన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ చైర్మెన్ శాగంటి అనసూయ రాములు జన్మదిన వేడుకలను మంగ ళవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పలు కాంగ్రెస్ నాయకులు తన పుట్టినరోజు సందర్భంగా శు భాకాంక్షలు తెలుపుతూ బానసంచాలు కాల్చి, కేక్‌కట్ చేయించి ఒకరినొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్సోజు నరేష్, సుంకరి జనార్దన్, దరావత్ జుమ్మిలాల్, కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, హీరునాయక్,గిలకత్తుల రాముగౌడ్, సోమేశ్, యాదగిరి, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'ప్రజాసమస్యలు వెలికి తీయడంలో నవతెలంగాణ ప్రత్యేకం'

నవతెలంగాణ-పెన్‌పహాడ్

నాడైనా నేడైనా ప్రజా సమస్యలను వెలికి తీయడంలో నవతెలంగాణ పాత్ర ప్రత్యేకమైనదని తహసీల్దార్ లాలు నాయక్, నిరంతరం ప్రజల పక్షాన నవ తెలంగాణ నిలుస్తుందని ఎస్ఐ కస్తాల గోపికృష్ణ అన్నారు. మండల కేంద్ర ములోని తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లలో వేర్వేరుగా నవతె లంగాణ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ పత్రిక మండల రిపోర్టర్ కొలిపాక వంశీకృష్ణతో కలిసి వారు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవతెలంగాణ పత్రిక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి, సమస్యల పరిష్కారానికి కృషి చేసి ప్రజల మన్ననలు పొందడంలో ముందువరుసలో ఉందన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల,పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నవతెలంగాణ పత్రిక నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పత్రికలు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంజిత్ రెడ్డి, సిబ్బంది సైదులు, మహేష్, శివ, యేసు పాల్గొన్నారు.





క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-అర్వపల్లి

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు చేతుల మీదుగా జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దొడ్డి కొమరయ్య యూత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ పోలేపైన కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు లింగమల్లు, వల్లాల కోటి, నోముల నగేష్, సతీష్, బాలకృష్ణ, వీరేష్, లింగయ్య, దవులగోపాల్, పులిచెర్ల మధు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ అబ్బగాని సోమయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సైబర్ నేరాలపై యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల ఆన్‌లైన్ మోసాలతో యువత ఇబ్బందులు పడుతున్నారని, స్పామ్ కాల్స్ ఎవరు ఎత్తవద్దని అధికారులు నాయకుల పేర్లతో డిజిటల్ అరెస్ట్ లాంటి ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సోమని నాగార్జున, వెంకటేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుపై సమావేశం

నవతెలంగాణ-అర్వపల్లి

నేటి నుంచి ఈనెల 20 వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి శ్రీధర్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జే .శ్రీనివాసులు, ఎంపీడీవో సత్యనారాయణ , ఏవో గణేష్ ,పలువురు శాఖ అధికారులు పాల్గొన్నారు.

క్రీడలు ఐకమత్యాన్ని చాటుతాయి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు ప్రజల ఐకమత్యాన్ని, సోదర భావాన్ని పెంపొందిస్తాయని ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు మంగళవారం బహుమతులు అందజేసి ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థిలోను ఏదో రకమైన కలలు, క్రీడలు దాగి ఉంటాయని వాటిని తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంతఃఓ దారాసింగ్, ఏఎస్ఐ దస్తగిరి, కాంగ్రెస్ అధ్యక్షులు కోన అయోధ్య రాములు, టిఆర్ఎస్ నాయకులు గుండు లింగయ్య, బిజెపి అధ్యక్షులు బయ్య లింగయ్య యాదవ్, సామ వెంకట్ రెడ్డి, కాదే భిక్షం కోటేష్, భూపతి రాములు, జ్యోతి కర్ణాకర్, నిమ్మల వెంకన్న, గుండు వెంకన్న, సర్దార్ యూత్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌లో క్రికెట్ క్రీడలు

సంక్రాంతి పర్వదిన సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామస్థాయి క్రికెట్ పోటీలలో గణేష్ యూత్ ప్రథమ బహుమతి గెలుచుకుంది. గత మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతి అందించారు. మండల కేంద్రానికి చెందిన గణేష్ యూత్ ప్రథమ బహుమతి గెలుచుకోగా అంబేద్కర్ యూత్ ద్వితీయ బహుమతి గెలుచుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటల్లో రాణించాలని క్రీడలు ఐకమత్యానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో గునిగంటి సతీష్, శరత్చంద్ర, సోమిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి ,సతీష్, దాసరి పరమేష్, తదితరులు ఉన్నారు.



సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె

మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో ఒగ్గు లింగయ్య, వెంకటమ్మ జ్ఞాపకార్థం సంక్రాంతి పండుగ సందర్భంగా భగత్ సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు, నగదు ప్రో త్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పండగలు కన్నా సంక్రాంతి పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. భగత్ సింగ్ యువజన సంఘం అధ్యక్షులు బూడిద లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామ వాస్తవ్యులు ఎస్సై వినయ్ కుమార్, ఎక్సైజ్ ఎస్సై మట్టిపల్లి గురవయ్య, భగత్ సింగ్ యువజన సంఘం ఉపాధ్యక్షులు కిన్నర పోతయ్య ప్రధాన కార్యదర్శి కొమ్ము క్రాంతికుమార్ సభ్యులు బూ దురు శ్రీనివాస్, బూడిద సైదులు, ఉపాధ్యాయులు కోరిపల్లి సైదులు, డీలర్ కోరిపల్లి విక్రమ్, విజయ్, సతీష్, మట్టిపల్లి దేవలింగం, పాలకూరి లింగస్వామి, లక్ష్మి, ప్రశాంత్, పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మునగాల

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని ఆకుపాములలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామాని చెందిన అనంతుల వీరయ్య (56) పొలం వద్ద గేదెలు మేపుతున్నాడు. ఆ సమీపంలోనే పొలం గట్టు మీద రాతి స్తంబాలను పాతి ఇనుప వైరుతో ఫినిషింగ్ చేసి వుంది. అదే స్తంబాల వెంట విద్యుత్ సర్వీస్ వైరు లాగివుంది. ప్రమాధశావత్తు విద్యుత్ సర్వీస్ వైరు మృతుడు వీరయ్య తగలటంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడుకి భార్య ముగ్గురు కుమార్తెలు వున్నారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.



బ్యాడ్మింటన్ పోటీలో విజేతలకు బహుమతులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని గోవిందపురంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా అంబేద్కర్ లయన్స్ యూత్ మహాత్మ జ్యోతిరావు పూలే సంఘాల ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి 16 మంది క్రీడాకారులు 8 టీంల డబుల్ క్రీడాకారులు పాల్గొన్నారు గొర్రె వీరబాబు ద్వితీయ బహుమతి ధనుంజయ బొప్పని రాజు టీంలు గెలుపొందాయి విజేతలకు కౌన్సిలర్ చిలక బత్తిని సౌజన్య హైదరాబాద్ ఎస్సై శ్రవణ్ కుమార్లు బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో క్రీడాకారుల కన్వీనర్ బండి భాస్కర్ కోలా నాగేశ్వరరావు సోమరాజు గొట్టే ముక్కుల శ్రీనివాస్ ఆసుద్ శ్రీనివాస్ కందుల వెంకటేశ్వర్లు పాలడుగు రాజు రాకేష్ శ్రావణ్ జెట్టి ప్రసాద్ సిద్దు చిలక బత్తిని జయరాజు ఈ మధు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
గురువారం | జనవరి 16, 2025 | www.navatelangana.com



సిలిండర్ లీకై గుడిసె దగ్ధం

- బాధిత కుటుంబాన్ని పరామర్శించి సాయం అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ నవీన్ కు సంబంధించిన పూరిగుడిసె బుధవారం ఉదయం గ్యాస్ సిలిండర్ లీకై గుడిసె దగ్ధమైంది. సమీప నివాసితులు నీటితో మంటల ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో గుడిసె పైభాగం ఇంట్లోని నిత్యాసర వస్తువులు బట్టలు నగదు పూర్తిగా బూడిదైపోయింది. గోడలు అక్కరకు రాకుండా పోయాయి. పరిస్థితిని గమనించిన రాజపేట మండల కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సమాచారం అందించారు. ఆర్థిక సాయం చేయాలని ఆదుకోవాలని ఇంజ నరేష్ కోరగా గ్రామస్తులు పలువురు స్పందించి తోచిన విధంగా ఆర్థిక సాయం చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కాలిపోయిన గుడిసెను పరిశీలించి బాధిత కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సాయం చేశారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

చైనా మాంజాలతో ప్రజలకు ఇబ్బందులు

- మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

చైనా మాంజాలు వాడి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ అన్నారు. మంగళవారం ఆయన భువనగిరి మున్సిపల్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పతంగులను ఎగురవేసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. యువత విదేశీ మాంజలు ముఖ్యంగా చైనా దేశ మాంజ వాడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ ప్రెసిడెంట్ కాల్య నాగరాజు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, నాయకులు సోమ రవీందర్ రెడ్డి, గ్యాస్ చిన్న, మాదగోని కిషన్, జువ్వగాని శ్రీధర్ గౌడ్,ఎండి అఖిల్,ఎండి కరీం, డాకూరి ప్రకాష్ పాల్గొన్నారు. పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ పట్టణంలోని అర్బినగర్‌లో తమ కాంగ్రెస్ కార్యకర్తల నాయకుల మధ్య పతంగులు రిజర్వేసి సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

అలాగే.. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి పతంగులను ఎగుర వేశారు.

25 నుంచి సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. బుధవారం భూదాన్ పోచంపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సీపీఐ(ఎం) మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నా అక్కడ ఆ ప్రజల పక్షాన నికరంగా పోరాడే పోరుకెరటం సీపీఐ(ఎం)నేనని అన్నారు. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదని ఉద్యోగాల కోసం యువత, గిట్టుబాటు ధరకోసం రైతులు, కనీస కూలి కోసం వ్యవసాయ కూలీలు, అనేక సమస్యలతో సంఘటిత అసంఘటిత కార్మికులు, ఆదరణ లేక వృత్తిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారిని నమ్మించిన గత పాలకులు నేటి పాలకులు వారి సమస్యలను పరిష్కారంలో మాత్రం చిత్తశుద్ధితో పనిచేయడంలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా భూమి, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, సాగు, తాగునీరు, ఉపాధి, విద్యా వైద్యము లాంటి సమస్యలతో సతమతమవుతున్నారని ఆ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మహాసభలలో చర్చించి ప్రజా ఉద్యమాల రూపొందించి ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరాడెందుకు సిద్ధమవుతున్నామని నర్సింహ తెలియజేశారు. మహాసభల సందర్భంగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బృందాకరత్, కామ్రేడ్ బి.వి. రాఘవులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం తదితర కేంద్ర, రాష్ట్ర నాయకత్వం పాల్గొంటున్నారని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, సీపీఐ(ఎం) నాయకులు రామసాని అనిల్ రెడ్డి, ఉప్పునూతల యాదగిరి, ఎస్.కే. అలీ, ముషం శివ, సీతా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



యువత క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- గ్రామీణ క్రీడల ప్రోత్సాహానికి ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ కృషి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, మట్టిలో మాణిక్యాలాంటి క్రీడాకారులను వెలికి తీసేందుకు గ్రామీణ క్రీడా పోటీలు తోడ్పడతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. మండలంలోని మునిపంపుల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ క్రికెట్, వాలీబాల్, ముగ్గులు, సంస్కృతిక క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామశాఖ కార్యదర్శి నోముల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. యువత శారీరక శ్రమకు ప్రాధాన్యం ఇవ్వకుండా గంజాయి, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి మానసికంగా కృంగిపోయి జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం కల్పించడం లేదని ప్రభుత్వ పాఠశాలలో కనీసం పీఈటీలను కేటాయించడం లేదని ఆరోపించారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే క్రీడలపై పట్టు సాధించి ఉన్నతంగా ఎదగాలని సూచించారు. వస్తున్న సమాజ మార్పులను గమనించి గ్రామాల అభివృద్ధి కోసం యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. మహిళలు, ఆడపిల్లలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో సుమారుగా 500 మంది మహిళలు పాల్గొన్నారని తెలిపారు. మునిపంపుల గ్రామ మాజీ సర్పంచ్ దేవి రెడ్డి రామ్ రెడ్డి జ్ఞాపకార్థం దేవిరెడ్డి సావిత్రమ్మ సహకారంతో ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులు అందించామని తెలిపారు. క్రికెట్ పోటీలో ప్రథమ బహుమతి భగత్ సింగ్ యూత్ గెలుపొందగా రూ5016 లు, రెండవ బహుమతి మేకల వరుణమ్మ సహకారంతో, వాలీబాల్ ప్రథమ బహుమతి వీరన్న యువసేన గెలుపొందగా రూ.5016ల నగదు



బహుమతి అందించామన్నారు. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సాంస్కృతిక సాహిత్య క్రీడా పోటీలు నిర్వహించగా సూరేపల్లి సాయమ్మ-మల్లయ్య జ్ఞాపకార్థం బహుమతులు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నవతెలంగాణ ఉమ్మడి నల్లగొండ డెస్క్ ఇన్‌చార్జి మేకల వరుణమ్మ, ఐద్వా మండల కార్యదర్శి జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మేకల కృష్ణయ్య, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు గంటెపాక ముత్యాలు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివకుమార్, మాజీ శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, తొలుపునూరి చంద్రశేఖర్, బూడిద బిక్షం, జోగుల శ్రీనివాస్, ఉంద్రాతి నరసింహ, జంపాలఉమాపతి, పులిపలుపుల నాగార్జున, కుక్కడుపు స్వామి, జోగుల ధనలక్ష్మి, తాళ్లపల్లి హేమలత, ఎడ్ల ధనమ్మ మేడి బాషయ్య, జోగుల సాయికుమార్, బత్తిని సందీప్, పోగుల ఉపేందర్, తుర్కపల్లి నరేష్, సిద్ధగొని సాయివర్ధన్, కానుకుంట్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంత్‌రావు ఆకస్మికంగా తనిఖీచేసి పలు రికార్డులను పరిశీలించారు. నేటి నుంచి జరగబోయే రైతుభరోసా రైతుకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ సరిగ్గా ఉంటేనే రైతు భరోసా వర్తిస్తుందని ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి శాంతిలాల్ సిబ్బంది పాల్గొన్నారు.

పరమేష్ వర్ధంతి

నవతెలంగాణ-బొమ్మలరామారం



బొమ్మలరామారం మండలంలోని చౌదర్‌పల్లి గ్రామం చెందిన ఒగ్గు కళాకారుడు కూకుట్ల పరమేష్ 3వ వర్ధంతిని నిర్వహించారు. పార్టీలకతీతంగా పరమేష్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈశ్వర్ యాదవ్, రమేష్, భాను, సతీష్, శ్రీకాంత్ రామిడి బాలకృష్ణ, సత్తిరెడ్డి, కొండల్ రెడ్డి, మోహన రెడ్డి, చింటూ, లక్ష్మణ్, కృష్ణా, బాల్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఒగ్గు కిషన్‌కు సన్మానం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో బుధవారం నూతనంగా ఎన్నుకోబడిన ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఒగ్గు కిషన్‌కి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జాంగిర్ గౌడు, మాజీ కో ఆప్షన్ ఎండి యాకూబ్, గొట్టిపర్తి శ్రీను, గజం లక్ష్మీనారాయణ, దొంతి బాలరాజ్, యాకూబ్, సుంచు బాబు, మల్లేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి


నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



క్రీడల వలన స్నేహభావంతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గత మూడు రోజులుగా మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్ఎన్పీఎల్ సీజన్ 2 మునుగోడు నియోజకవర్గం స్థాయి వాలీబాల్ లీగ్ టోర్నమెంట్ విజేతలకు బుధవారం ఆయన బహుమతులు అందజేశారు. బహుమతులను శివరాత్రి విద్యాసాగర్ సమకూర్చారు. చిన్న కొండూరు జట్టుకు మొదటి బహుమతి, చండూరు జట్టుకు ద్వితీయ బహుమతి, నారాయణపురం జట్టుకు తృతీయ బహుమతి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు నర్రి నరసింహ, చౌటుప్పల్ పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి, నారాయణపురం పీఏసీఎస్ మాజీ చైర్మెన్ గడ్డం మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గడ్డం పెంటయ్య, దోటి జంగయ్య గ్రామ శాఖ అధ్యక్షులు లారీ బిక్షం, తెలంగాణ బిక్షం, నాయకులు జక్కర్తి పాపయ్య, పాండురంగ నాయక్, కొండ శ్రీను, గంగాదేవి సత్తయ్య సిద్ధగోని శీను, జినకల కిరణ్,రాజు, చంద్రశేఖర్, గిరిబాబు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన మహేష్

నవతెలంగాణ-బొమ్మలరామారం



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారును బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎంపీ కార్యలయంలో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి పరిద మహేష్ మర్యాద పూర్వకంగా కలిసినట్టు తెలిపారు. అనంతరం శాలువ కప్పి సన్మానించారు. ప్రజల అకాంక్షలకనుగుణంగా బీజేపీ శ్రేణులు పని చేస్తూ మరింత పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచినట్టు పరిధ మహేష్ తెలిపారు.

అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పొద్దు



- ఎమ్మెల్యే వీరేశంకు వినతి

నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలో ఆదాని గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయ తలపెట్టిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రామన్నపేట అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశంను బుధవారం నకిరేకల్‌లోని ఆయన నివాస గృహంలో కలుసుకొని విన్నవించారు. పర్యావరణాన్ని, ప్రజారోగ్యాన్ని, అభివృద్ధిని దెబ్బతీసే సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న రామన్నపేట ప్రజలకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని, సిమెంట్ పరిశ్రమ ఏర్పడకుండా తన వంతు బాధ్యత వహిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు అఖిలపక్ష నాయకులు తెలిపారు. గత నాలుగు నెలలుగా రాజకీయాలకతీతంగా ముక్తకంఠంగా ప్రజలు ఆదాని సిమెంట్ పరిశ్రమను వ్యతిరేకిస్తున్నారని వారి మనోభావాలకు అనుగుణంగా మద్దతుగా నిలుస్తానని అన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కూడా తీసుకువెళ్తానని ఐక్యంగా పరిశ్రమను వ్యతిరేకించాలని ఆయన సూచించినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, సీపీఐ(ఎం) నాయకులు మేక అశోక్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జల్లెల పెంటయ్య, కోకన్వీనర్ ఎండీ రెహాన్, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, టీడీపీ మండల నాయకులు ఎండి ఫజిల్ బేగ్, బీజేపీ మండల అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎండి నాసర్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, కాంగ్రెస్ నాయకులు బొడ్డు సురేందర్‌రావు, ఎర్ర శేఖర్, ఆముద లక్ష్మణ్, గోదాసు శివనారాయణ, కూనూరు కృష్ణగౌడ్, గొరిగే సోములు, రాపోలు ప్రభాకర్, బోయపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

- సీఎంవో కార్యాలయం, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రెటరీలకు రైతుల ఫిర్యాదు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాలుష్య కారక పరిశ్రమలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని, రసాయన వ్యర్థాలు మూసీ జలాలలో, పరిసర ప్రాంతాలలో పారబోయకుండా నివారించాలని కోరుతూ భూదాన్ పోచంపల్లి మండలం అంతమ్మగూడెం గ్రామానికి చెందిన రైతు గుమ్మి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత రైతులు బుధవారం సీఎంవో కార్యాలయం, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రెటరీలకు ఫిర్యాదు చేశారు. శ్రీ జయ లాబరేటరీ పరిశ్రమ వద్ద గత నెల 10, 23వ తేదీలలో శ్రీ జయ లాబరేటరీ పరిశ్రమలో అధికారులు తనిఖీలు నిర్వహించి, తనిఖీలను కంటిన్యూ చేయకుండా మధ్యలో 12 రోజులు సమయం ఇవ్వడం వల్ల పరిశ్రమ వారు చేసే కాలుష్యాన్ని గుర్తించకుండా ఉండుటకు పరిశ్రమకు సంబంధించిన రసాయన వ్యర్థాలు అన్నిటిని వాహనాల ద్వారా పరిశ్రమ నుండి బయటికి తరలించినారని, పరిశ్రమ యొక్క గేట్ రిజిస్టర్‌ను, సీసీ టీవీ ఫుటేజ్‌ను స్వాధీనం చేసుకొని తనిఖీ చేయాలని ఫిర్యాదుదారులు కోరినప్పటికీ, పరిశ్రమ చేసే కాలుష్యానికి ఆధారాలు లేకుండా ఉండటం కొరకు, పరిశ్రమ యాజమాన్యంతో అవగాహన కుదుర్చుకున్న అధికారులు నేటి వరకు ఆధారాలు సేకరించలేదని ఆరోపించారు. కేవలం 6 నెలల కాలంలోనే రెండు పరిశ్రమల నుండి 100 కు పైగా ట్యాంకర్ల ద్వారా తరలించి వ్యర్థ రసాయనాలను మూసి పరివాహక ప్రాంతంలో వదిలేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని రైతులు వాపోతున్నారు. పరిశ్రమలలో సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్ చేయాల్సిన అధికారులు యాజమాన్యం వారికి ముందస్తు సమాచారం ఇస్తూ నామమాత్రపు తనిఖీలు చేసి ఈరోజు వరకు ఏ పరిశ్రమపై చర్యలు తీసుకోలేదు. పిసిబి అధికారులు తనిఖీలు సక్రమంగా నిర్వహించి, పారదర్శకంగా నివేదికలు రూపొందించి, పరిశ్రమలు చేయు కాలుష్యాన్ని అరికట్టినచో ఆరోగ్యం కొరకు ప్రజలు, ప్రభుత్వం చేసే ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. గ్రామ సమీపంలో వాయు కాలుష్యాన్ని గుర్తించుటకు కాక్స్ సిస్టం ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయా శాఖల కార్యాలయాలలో వినతి పత్రాలు అందజేశారు.

19న ఏఐకేఎంఎస్ విలీన సభ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర స్థాయి సంస్థల విలీన సభ 2025ను జనవరి 19న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నామని, ఏఐకేఎంఎస్ శ్రేణులు, రైతుకూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి బుధవారం కోరారు. జిల్లాలో రైతాంగ ఉద్యమాన్ని నిర్మాణం చేస్తున్న రెండు ఏఐకేఎంఎస్ సంఘాల జిల్లా కార్యవర్గాల సమావేశాలు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మామిడాల సోమయ్య అధ్యక్షత వహించగా.. యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా నూతన గౌరవాధ్యక్షులుగా మామిడాల సోమయ్య, అధ్యక్షులుగా కల్లెపు అడవయ్య, ప్రధాన కార్యదర్శిగా బేజాడి కుమార్‌లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చిర బోయిన రాజయ్య, మామిడాల బాల మల్లేష్, సహాయ కార్యదర్శులుగా పిన్నపు రెడ్డి రాఘవ రెడ్డి, మాలోత్ మోతీలాల్,కోశాధికారిగా బర్మ బాబు,కార్యవర్గ సభ్యులుగా తమ్మడి అంజయ్య, మందడి అమరేందర్ రెడ్డి, గుదే అచ్చయ్య కొమ్మిడి గోపాల్ రెడ్డి, చిర బోయిన కొమురయ్య, బొమ్మకంటి శ్రీనివాస్, వంగాల నర్సింహారెడ్డి, నేరేడు స్వామి, కర్రె స్వామి, కడకంచి బీరయ్య, పుప్పాల సిద్దులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కన్నుల పండువగా సంక్రాంతి



- పతంగులు ఎగరవేయడంలో పురుషులతో పోటీ పడ్డ మహిళలు
- కొనసాగుతున్న బొమ్మరిల్లు సంస్కృతి

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలు సంక్రాంతి పండుగను కన్నుల పండుగగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజామునే ఇంటిముందు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి నవధాన్యాలు, చెరుకు రేగుపళ్ళతో పూజలు చేశారు. యువత పతంగులు ఎగరవేయడంలో పూర్తిగా నిమగ్నమయ్యారు. డిజేలతో సౌండ్ బాక్స్‌లతో హోరెత్తించారు. మహిళలు యువతులు విద్యార్థులు పతంగులు ఎగరవేసి పురుషులతో పోటీ పడ్డారు. సంక్రాంతి పండుగ రోజు తెల్లవారుజామునే మేక మాంసం, కోడి మాంసం కోసం, మద్యం ప్రియులు మద్యం షాపుల ముందు క్యూలైన్లు కట్టారు. నువ్వుల ముద్దలు, పల్లీల ముద్దలు, పుట్నాల ముద్దలు ఇలా వివిధ రకాల తీపి పదార్థాలు చేసుకున్నారు. జిల్లాలో పలు ప్రాంతాలలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఐద్వా ఇతర ప్రజా సంఘాలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వేరువేరుగా ముగ్గుల పోటీలను, వాలీబాల్, కబడ్డీ, చదరంగం, పరుగు పందాలను నిర్వహించారు.

దేవాలయాలకు తగ్గిన రద్దీ..

గతంలో మాదిరిగా పెద్ద ఎత్తున దేవాలయాలకు భక్తులు వెళ్లకపోవడంతో దేవాలయ నిర్వాహకుల అంచనా మేరకు రద్దీ తక్కువగా ఉంది. జిల్లాలోని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లాకు సమీపంలో ఉన్న కొమురవెల్లి, ఐలోను జాతరకు వెళ్లారు. కొనసాగిన బొమ్మరిల్లు సంస్కృతి, సంక్రాంతి అంటేనే ముగ్గులు, పతంగులు, చిన్నారులు వేసుకునే బొమ్మరిల్లు జ్ఞాపకం వస్తుంది. మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని ఉద్దేశంతో పలువురు తమ ఇండ్లలో పిల్లలకు బొమ్మరిల్లును ఏర్పాటు చేశారు. వారికి ఆట బొమ్మలను కొలిచి బొమ్మరిల్లులోనే పాయసం వంటకం చేయించారు.

నిషేధిత చైనా మాంజాలను వాడవద్దని ప్రభుత్వం ప్రకటించినా చాటుమాటుగా చైనా మాంజాలను హైదరాబాదులోని దూళిపేట్, బేగం బజార్లలో కొనుగోలు చేసుకుని వచ్చారు. అమ్మకాలు చేస్తుండగా భువనగిరి పట్టణంలో వాటిని పోలీసులు పట్టుకొని కేసులు నమోదు చేశారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో..

వాసవి క్లబ్ భువనగిరి వారి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్ భువనగిరి యందు కనుమ పండుగ సందర్భంగా కార్యక్రమంలో భాగంగా బచ్చు సోమేశ్వర్, మార్తా సంతోష్ కుమార్, గాదె శ్రీనివాస్ దాతల సహకారంతో నాలుగు బస్తాల దాన అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బిజ్జాల మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్ కోశాధికారి జంగాల హనుమంతరావు రీజియన్ చైర్మన్ పాలకుర్తి వేణుమాధవ్, మాజీ అధ్యక్షులు మంచాల రిషికేష్ నూనె వెంకటేశ్వర్లు చీకటిమల్ల రాములు పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్: మండలంలోని వడాయిగూడెం గ్రామంలో బొడ్రాయి సెంటర్ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కనుమ, సంక్రాంతి సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బసవన్నలు, గంగిరెద్దులతో కళాకారులు ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. అనంతరం గ్రామా మాజీ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్, టియూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను గ్రామ బొడ్రాయి సెంటర్ లో నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో గ్రామానికి చెందిన 190 మంది మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిగా కళ్లెం ప్రవళిక రూ.9వేలు, 2వ బహుమతి కోట సత్తెమ్మ రూ.6వేలు, మూడవ బహుమతి బందారపు కావ్య రంజిత్ రూ.3వేలతో పాటు పది మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతుల కింద ప్రెషర్ కుక్కర్లను అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో బొడ్రాయి సెంటర్‌లో గత పదేళ్ళుగా దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, ఉత్సవ కమిటి గౌరవ అధ్యక్షులు కళ్లెం కృష్ణ, బబ్బూరి సురేష్ గౌడ్, అధ్యక్షులు బబ్బూరి దుమ్ము ప్రధాన కార్యదర్శి నీల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ు కోట పెద్ద స్వామి, రాజన్, మాజీ ఉప సర్పంచ్ సుక్కల మల్లయ్య, ఉత్సవ కమిటి సభ్యులు గుండు రవి, జక్కుల చంద్రయ్య, కళ్లెం సాగర్, మాటూరి శంకర్, కోట చంద్రశేఖర్, బబ్బూరి నందు, నోముల నర్సింహ, కోట పోశయ్య, కోట స్వామిదాసు, కోట బిక్షపతి, కోట సుధాకర్, నీల దినేష్, బబ్బూరి ఉదయ్‌లు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

వడాయిగూడెం గ్రామంలో శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులైన కీర్తిశేషులు ముద్దసాని చందు గౌడ్, రాసాల మల్లేష్ యాదవ్,



ఏర్పుల ఎల్లస్వామి యాదవ్ వట్టిపల్లి వెంకటేష్ గౌడ్ జ్ఞాపకార్థంగా ముగ్గుల పోటీ నిర్వహించారు. మొదటి బహుమతిగా పబ్బాల ఉమారాణి ద్వితీయ బహుమతిగా బబ్బురి మమత తృతీయ బహుమతిగా బండారి పద్మ 4వ బహుమతిగా ఏషబోయిన అక్షర 5వ బహుమతిగా ముద్దం మానస 6వ బహుమతిగా శెట్టి మహాలక్ష్మి 7వ బహుమతిగా కోట స్వాతి 8వ బహుమతిగా శెట్టి కావ్య 9వ బహుమతిగా సుక్కల సహస్ర 10వ బహుమతిగా తోటకూరి హంసాలు 11వ బహుమతిగా ప్రబ్బాల ప్రసన్న గెలుపొందారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ యూత్ అధ్యక్షులు జిట్ట నరేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ప్రతి సంవత్సరం పండగ వాతావరణం నెలకొంటుందన్నారు. అనంతరం శ్రీ కృష్ణ యాదవ సంఘం భువనగిరి మండల అధ్యక్షులు చుక్కల శంకర్ యాదవ్ మాట్లాడారు. భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనకుంట్ల రేఖ బాబురావు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భువనగిరి మండల అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి, టిఆర్ఎస్ భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, బిజెపి భువనగిరి మండలం ప్రధాన కార్యదర్శి నాగ వినోద్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మాణిక్యం రెడ్డి అధికార ప్రతినిధి మంగు నరసింహ, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కోట పెద్ద స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులు బబ్బురి శంకర్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి సుమన్ యాదవ్, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి వంశీ యాదవ్, విశ్వహిందూ పరిషత్ భజన మండలి కో కన్వీనర్ బందారు స్వామి, శ్రీ కృష్ణ యూత్ ప్రధాన కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షులు నోముల నరసింహ యాదవ్ ,కోశాధికారి నోముల శ్రీశైలం, కార్యదర్శి శెట్టి శ్రవణ్ యాదవ్, కోఆర్డినేటర్ గొట్టేటి యాదగిరి, ప్రచార కార్యదర్శి తోటకూరి వెంకటేష్ యాదవ్, మాజీ అధ్యక్షులు రసాల రాజు యాదవ్, వల్లాల రాజు, మాటూరి ఉపేందర్, శెట్టి అశోక్, శెట్టి శంకర్, గొట్టేటి వెంకటేష్ , గొట్టేటి తిరుపతి, చుక్కల రామకృష్ణ, కలకుంట్ల స్వామి, శెట్టి మహిపాల్, పాక లక్ష్మణ్, శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తల్లికి పాదపూజతో పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

75 ఏండ్ల వయస్సులో ఉన్న తమ తల్లికి పాదాలు కడిగి పూలతో పూజించి పుట్టినరోజు వేడుకలు జరుపుతూ నేటితరం యువతకు తల్లిదండ్రుల గొప్పతనాన్ని చాటి చెబుతున్నారు. .మిర్యాలగూడకు చెందిన చిన్నం రమేష్ కుటుంబ సభ్యులు. మిర్యాలగూడ సమీపంలోని కేశవ నగర్ లో నివాసముంటున్న ఆర్ఎంపి వైద్యుడు చిన్నం రమేష్, సమత దంపతులు ఐదేళ్లుగా ప్రతి ఏటా తమ తల్లి చిన్నం తులసమ్మ పుట్టినరోజు వేడుకలు వినూత్నంగా జరుపుతున్నారు. ప్రతి ఏటా సంక్రాంతి రోజున తమ సోదరీమణులు వాణి భవాని జ్యోతి కుటుంబ సభ్యులు అంతా ఒకచోట చేరి.. తల్లి పాదాలు కడిగి పూలతో పూజిస్తూ తమ పిల్లలందరితో పూజ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా చిన్నం రమేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో వదిలేసే నేటి తరం యువతకు సందేశం ఇచ్చేందుకే ఈ కార్యక్రమం చేపడుతున్నానని తెలిపారు..తల్లికి పాదపూజ కార్యక్రమాన్ని కేశవ్ నగర్ వాసులు అంతా ఆసక్తిగా తిలకించారు.

4

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట

యాదాద్రిభువనగిరి

గురువారం | జనవరి 16, 2025 | www.navatelangana.com

మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవిని మర్యాద పూర్వకంగా కలిశారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. నగేష్ని శాలువతో ఘనంగా సన్మానించారు. పూల పూకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

మద్యం మత్తులో యువకుని దారుణ హత్య





నవతెలంగాణ-నాగార్జునసాగర్

మద్యం మత్తులో ఇద్దరు యువకుల మధ్య గొడవ కాస్తా కత్తిపోట్లకు దారితీసి ప్రాణం తీసింది . బుధవారం స్థానిక ఎస్ఐ సంపత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. హిల్ కాలనీకి చెందిన షేక్ నాగుర్ భాష (21) పైలాన్ కాలనీకి చెందిన వెంకటేశ్వర్లు ఇద్దరు స్నేహితులు నాగూర్ భాష జాతీయస్థాయి బాస్కెట్‌బాల్, నెట్ బాల్ క్రీడాకారుడు. మంగళవారం సంక్రాంతి పండుగ రోజున ఉదయం వీరిద్దరి మధ్య చిన్న గొడవ జరగగా నాగూర్ భాష పై వెంకటేశ్వర్లు చేయి చేసుకున్నాడు. ఈ ఘటనలో స్థానికంగా ఒక పార్టీకి చెందిన నాయకుడు రాత్రి 9 తర్వాత ఒక రాజకీయ పార్టీ రాష్ట్రస్థాయి నాయకుని ఇంటికి వారిని పిలిచి సర్ది చెప్పగా గొడవ సద్దుమణిగింది. ఆ తర్వాత మళ్లీ కాసేపటికి ఇద్దరి మధ్య మాటా మాట పెరిగి ఆ గొడవ కాస్త కొట్టుకునే వరకు వెళ్లింది. దానితో సహనం కోల్పోయిన వెంకటేష్ నాగూర్ భాషను అతి కిరాతకంగా కత్తితో పొడవటంతో రక్తపు మడుగులో పడి ఉన్న నాగూర్ భాషను స్థానిక కమలా నెహ్రూ ఆసుపత్రికి తరలించగా అక్కడ పరిస్థితి విషమించడంతో వైద్యులు మెరుగైన చికిత్స కోసం నల్గొండకు తీసుకెళ్లాలని సూచించగా అక్కడ చికిత్స పొందుతున్న నాగూర్ భాష బుధవారం ఉదయం మృతి చెందాడు. హత్యకు దారి తీసిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. పోలీసులు ఘటనస్థలికి చేరుకొని హతుని రక్త నమూనాల సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సంపత్ గౌడ్ తెలిపారు.

రహదారిపై బంధువుల ధర్నా

ఈ హత్యోదంతంపై స్థానికుల మధ్య పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడు నాగురు భాష ఫోన్ కి ఎవరెవరు ఫోన్ చేశారు ఎవరు పిలిపించారు, హత్య వెనక ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని మృతుని తాలూకు బంధువులు హత్యచరిగిన ప్రధాన రహదారిపై బైటాయించి ఆందోళన చేపట్టారు. ఇరు వర్గాలను మాట్లాడటానికి పిలిపించిన నాయకుడు సమావేశమైన ఇల్లుపై పలు అనుమానాలు కలుగుతున్నాయని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. అయితే పోస్టుమార్టం అనంతరం సాగర్ చేరుకున్న మృతదేహాన్ని స్థానిక హిల్ కాలని పోలీస్ స్టేషన్ వద్ద నిలిపి మృతుంతాలు కు బంధువులు స్నేహితులు మృతుడు నాగూర్ భాషాకు న్యాయం చేయాలని ఈ హత్యలో పాత్ర ఉన్న వారందరినీ శిక్షించాలని ఆందోళన చేపట్టారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల గంజాయి మద్యం మత్తులో యువత కత్తులతో పొడుచు కున్న సంఘటనలు తరచుగా పునరావృత్తమవుతున్నాయి.

జాతరకు నూతన కమిటీ నిద్రాహారాలు మాని పనిచేయాలి

- పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధికి కృషి
- పీసీసీ సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరకు నిద్రాహారాలు మాని నూతన కమిటీ పనిచేయాలని పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా మంగళవారం సాయంత్రం స్థానిక వైట్ హౌస్ లో కొప్పుల వేణారెడ్డి ని వారు కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోనే రెండోవ అతిపెద్ద దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర ఫిబ్రవరి 16న ప్రారంభమై 20 వరకు జాతర జరగనుందని పేర్కొన్నారు.ఈ ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీ ని మాజీ మంత్రి,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్ని విధాలుగా ఆలోచించి పెద్ద గట్టు లింగమంతుల స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ గా పోలేబోయిన నర్సయ్య యాదవ్,కమిటీ సభ్యులు కుర్ర సైదులు, వీరబోయిన సైదులు,సిరిపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన చిన్న మల్లయ్య, పోలేబొయిన నరేష్ పిళ్లే లను నియమించడం జరిగిందన్నారు.ఈ కమిటీ ప్రశాంత వాతావరణంలో జాతర విజయవంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ జాతరకు లింగమంతుల స్వామిని దర్శించుకోవడం కోసం లక్షలాది మంది భక్తులు వస్తారని పేర్కొన్నారు. వారికీ అన్ని రకాల ఏర్పాట్లు ఈ కమిటీ చేయాలనే ఉద్దేశ్యంతోనే దామోదర్ రెడ్డి ఈ కమిటీ ను నియమించారని తెలిపారు. గత జాతరకు ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్టు సమాచారం ఉందని ఆ విషయాన్నీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి దామోదర్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డిల నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి జాతర కు ఎక్కువ నిధులు తీసుకోచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

జక్కల లింగయ్య ఆశయాలు కొనసాగిద్దాం :ఎండి సలీం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

జక్కలి లింగయ్య ఆశయాలను కొనసాగిద్దామని మాజీ కౌన్సిలర్ ఎండి.సలీం అన్నారు. సీపీఐ(ఎం) పెద్ద బండ శాఖ ఆధ్వర్యంలో జక్కల లింగయ్య 3వ వర్ధంతిని బుధవారం పెద్ద బండ సెంటర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద బండలో జక్కల లింగయ్య పేదల పక్షాన పోరాడుతూ సర్వేనెంబర్ 214లో ఉన్న భూమిని పేదలకు పంచాలని ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని ఆనాడు గుడిసెలు వేసి పోరాటం చేసి నాటి ఎమ్మెల్యే అయిన నర్రా రాఘవరెడ్డి సహకారంతో పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించుటలో ప్రధాన భూమిక పోషించారన్నారు.పెద్ద బండ, గొల్లగూడ ప్రాంతంలో వ్యవసాయంపై ఆధారపడి జీవించే ప్రజలు ఎక్కువగా ఉన్నందున సహకార సంస్థ బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించి పేద ప్రజలకు అండగా ఉన్నారన్నారు.. పెద్ద బండను మున్సిపాలిటీలో కలపడం కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. తదనంతరం వారి భార్య అయిన జక్కల పుష్పను కౌన్సిలర్‌గా నిల్చోబెట్టి ఎన్నికల్లో గెలుపొంది ఈ వార్డు ప్రజలకు త్రాగునీరులో వోల్టేజ్ కరెంటు సమస్యను పరిష్కరించడంలో సఫలమయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు గాదే నరసింహ, శాఖ కార్యదర్శి పాక లింగయ్య టౌన్ కమిటీ సభ్యులు కోట్ల అశోక్ రెడ్డి మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, నోముల యాదయ్య, తెలకలపల్లి శ్రీను, కొత్త అశోక్, పాక మల్లయ్య ,పాక బిక్షం, యాదగిరిరెడ్డి, రత్నం యాదయ్య, దాసరి ఆనంద్, కొత్త సోమలింగం, బోల్ల సైదులు, బోల్ల లింగయ్య, శరత్, ముత్తయ్య, వెంకన్న, శంబయ, యాదమ్మ, దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్టర్లపై కేసు నమోదు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

మైనర్లను పనిలో పెట్టుకోవడం పట్ల రాయ చాందిని అగర్వాల్ డెవలపర్స్, కాంట్రాక్టర్స్‌పై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా యాదగిరిగుట్ట పరిధిలోని యాదగిరిపల్లి దగ్గర రాయ చాందిని అగర్వాల్ డెవలపర్స్, కాంట్రాక్టర్స్ 16 ఏండ్ల ముగ్గురు పిల్లలను పనిలో పెట్టుకోవడం వలన వారిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. 18ఏండ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకొని వారిచేత పని వెట్టిచాకిరీ చేయించే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్‌లు తెలిపారు.

మహిళలు రాజకీయ చైతన్యం పెంచుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం



నవతెలంగాణ-క్లాక్‌టవర్

మహిళలు రంగవల్లి లకు వంటింటి కే పరిమిత కాకుండా రాజకీయ చైతన్యం పెంపొందించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం పిలుపునిచ్చారు. బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో పానగల్లు, ఆనంద్ నగర్ ఏరియాలలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలో పాల్గొని ఆయన మాట్లాడారు. నాటి నుంచి నేటి వరకు పాలకులు మహిళల పట్ల చిన్నచూపే చూస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. నేటి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు రాజకీయంగా ఆర్థికంగా సగభాగం అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పట్టణంలో ఇల్లు లేని పేదలు వేలాదిమంది ఉన్నారని వారి కోసం ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల చొప్పున ఇచ్చి కేంద్రం ఐదు లక్షలు, రాష్ట్ర 5 లక్షలు మొత్తం పది లక్షలు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ముగ్గుల పోటీలలో పానగల్లులో మొదటి బహుమతి రుద్రాక్షి మౌనిక, ద్వితీయ బహుమతి మానస, తృతీయ బహుమతి, నిమ్మనగోటి యశోద, లకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం ,పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, మైల యాదయ్య, ఆకిటి లింగమ్మ, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నరసింహ, కోట్ల అశోక్ రెడ్డి, కునుకుంట్ల ఉమారాణి, శాఖ కార్యదర్శిలు దండెంపల్లి దశరథ, సీతా వెంకటయ్య, ఎడ్ల తరుణ్, బుజ్జమ్మ పందుల లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి సత్యంకు మాతృవియోగం

నవతెలంగాణ-మునుగోడు



సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తల్లి నెల్లికంటి పార్వతమ్మ (85) బుధవారం మృతి చెందారు. స్వగ్రామం మండలంలోని ఏల్గాలగూడెం ఆమె భౌతికానికి ఆ పార్టీరాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు , జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకటరెడ్డి , సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి తుమ్మల వీర రెడ్డి , బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ , డిసిసిబి చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు . కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె అకాల మరణం బాధాకరమని అన్నారు. సంతాపం ప్రకటించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం , పాలడుగు నాగార్జున , సయ్యద్ కాసిం , సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు గుర్జ రామచంద్రం , సురిగి చలపతి , సీపీఐ(ఎం)మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ , మండల కార్యదర్శి చాపల శ్రీను , మండల కమిటీ సభ్యులు యాసరాణి శ్రీను వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వివిధ పార్టీల జిల్లా , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు 1వ, 2వ, 3వ బహుమతులు కాకుండా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు చీరను బహుమతిగా అందించారు. డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ సంతోష మాట్లాడుతూ పండుగ రోజు గ్రామంలోని ప్రజలందరినీ ఇలా కలుసుకోవడం చాల ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, గ్రామ వార్డు మెంబర్లు పల్లెపాటి బాలమణి, గంజి సందీప్ కుమార్, పండుగ కిరణ్, రాంపల్లి అరుణ్ కుమార్, వరిగంటి రమేష్ గౌడ్, బొమ్మరపు బాల్ రాజు, యస్ కే యాకుబ్, యస్. కే హైమద్, గ్రామ సెక్రటరీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా కోతుల స్వైరవిహారం

- బెంబేలెత్తుతున్న ప్రజలు
- పట్టించుకునే నాథుడు కరువు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పట్టణ కేంద్రంలో ఐదు ఆరు నెలలుగా కోతులు గుంపులుగా సంచరిస్తూ రోడ్ల పక్కన పండ్ల బండ్లు నడిపే చిరు వ్యాపారులకు, పాదచారులకు చుక్కలు చూపిస్తున్నాయి. పండ్ల బండ్ల వ్యాపారులు ఏమాత్రం నిమిషం పాటు అయినా నిర్లక్ష్యంగా ఉన్న ఏదైనా పని ఉండి పక్కకు వెళ్లిన బండ్లపై దాడులు చేసి పండ్లను తీసుకెళ్తున్నాయి అని వ్యాపారులు మొరపెట్టుకుంటున్నారు. అదేవిధంగా ఉదయం సాయంత్రం వేళల్లో గుంపులుగా పట్టణంలోని జనసంచారం ఉన్న ప్రదేశాలు బస్టాండు, దేవాలయాలు వీధుల్లో సంచరిస్తూ ఇండ్ల మేడల పైన, ఇంటి ఆవరణలో ఏవైనా తినుబండారాలు ఆరబోసిన వాటిని తిని మిగిలిన ఆహార ధాన్యాలను చిందరవందరగా చేసి నేలపాలు చేస్తున్నాయి. అదేవిధంగా పెరట్లో ఉన్న పండ్ల తోటలపై దాడి చేసి పక్వానికి కూడా రాని పండ్లను సైతం తెంపి నష్టానికి గురి చేస్తున్నాయి అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతులు గుంపులుగా వీధుల్లో సంచరిస్తుండడంతో జనాలు ఇండ్ల నుండి బయటకు రావడానికి కూడా భయంగా ఉందని, కొన్ని సందర్భాల్లో ఇంటి తలుపులు తెరిచి ఉన్న ఇండ్లలోకి ప్రవేశించి దాడి చేస్తున్నాయి గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గ్రామంలోని వ్యాపారస్తులకు ప్రజలకు ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా సంబంధిత అధికారులు రాజకీయ నాయకులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పతంగులను ఎగరేసిన కొప్పుల వేణారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలోని బొడ్రాయి బజార్‌లో బుధవారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి ఎంతో ఉత్సాహంగా పతంగులను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే ముందుగా గుర్తుకు వచ్చేది ముగ్గులని ఆ తరువాత పతంగులు అని పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా యువత ఎంతో ఉత్సాహంగా కైట్స్ ఎగురవేస్తుంటారని చెప్పారు. మహిళలు ఇంటి ముందు పెద్ద పెద్ద ముగ్గులతో పండుగను జరుపుకోగా మగవారు పతంగులు ఎగురవేస్తూ ఆడి పాడి ఎంజాయ్ చేస్తుంటారని తెలిపారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా పతంగులు ఎగురవేస్తుంటారని పేర్కొంటు ఆయన ఈ సందర్భంగా తన చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్నారు.

గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం

నవతెలంగాణ-నకిరేకల్



కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తాటికల్ గ్రామంలో ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తాటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు పొల్లెగోని వెంకటేష్, నాయకులు మొగిలి శేఖర్, రాములు, వెంకన్న, ఉపేందర్, శ్రీకాంత్, అనిల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సాయమ్మ మృతికి రవీందర్ సంతాపం

నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వరికుప్పల ముత్తయ్య తల్లి వరికుప్పల సాయమ్మ గుండెపోటుతో మృతి చెందింది. బుధవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలపై సమీక్షాసమావేశం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం మండల స్పెషల్ ఆఫీసర్ బి.వేణుగోపాల్ ప్రభుత్వ పథకాల మంజూరు పై మండలంలోని పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో మున్నయ్య తెలిపారు.ఈ సమావేశంలో ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్తరేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు గురించి పలు శాఖల అధికారులతో చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ నెల 16 నుండి 20 తేదీ వరకు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి,21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను గుర్తించి గ్రామసభలో వాళ్ళ పేర్లు చదివి వినిపించి ఆమోదం పొందిన తర్వాత 26 తేదీ నుండి లబ్ధిదారులకు పథకాలు అమలు చేయడం జరుగుతుందని స్పెషల్ ఆఫీసర్ వివరించినట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో తాసిల్దార్ బక్క శ్రీనివాసులు,ఎంపీడీవో మున్నయ్య,పలు శాఖల అధికారులు,సిబ్బంది,పాల్గొన్నారు.



క్రీడాపోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, వ్యకాస, రైతు సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని చేరువుల గ్రామంలో క్రికెట్ పాటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటలను ఎస్సై జగన్ ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో యువత యువకులు సక్రమమైన మార్గంలో ఉండటం కోసం ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మల్లె శివ, శ్రీనివాస్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పిఏసిఎస్ చైర్మెన్ దోడ యాదిరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి, సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కర్నాల భిక్షం, శాఖ కార్యదర్శి గుంటోజు సుదర్శన్ చారి, తుమ్మల శ్రీనివాస్ రెడ్డి, గండు ప్రతాపరెడ్డి, కీసరి సుదర్శన్ రెడ్డి, కీసరి పర్వత్ రెడ్డి, బద్దం మల్లారెడ్డి, ఎలిమినేటి బసవ రెడ్డి, ఎలిమినేటి నర్సిరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, ముడుపుల సత్తిరెడ్డి, రాఘవరెడ్డి, సింగం నరసింహ, దోనూరు నారాయణరెడ్డి, రాచకొండ రాములు పాల్గొన్నారు.

బీబీనగర్ : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడ ప్రాంగణాలకు తగినన్ని నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని జమిలపేట గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు, స్లో సైకిల్, స్లో బైక్, రింగాట తదితర క్రీడల్లో పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతిలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాధనంతో ఆరాకోర వసతులతో క్రీడా ప్రాంగణాలని నిర్మించింది కానీ నేడు అవి ఉపయోగంలో లేకుండా పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి రేస్ రామచంద్రారెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు బండారు శ్రీరాములు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మంద కిరణ్ కుమార్, నాయకులు ఎరుకల ఎల్లయ్య, ఎర్రోళ్ల లక్ష్మయ్య, బండ ఐలయ్య, బండ భాగ్యమ్మ ,చినాల బాలయ్య ,చినాల బిక్షపతి, కడారి కృష్ణ, చినాల శ్రీశైలం పాల్గొన్నారు.



ఆలేరుటౌన్ : ఆలేరు మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా, టీఆర్‌టీపీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజ్ చేతుల మీదుగా గెలుపొందిన మహిళలకు బహుమతుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం, మొరిగాడి రమేష్, మొరిగాడి అశోక్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చెన్న రాజేష్, ఎస్ఎఫ్ఐ, కాసుల నరేష్, డివైఎఫ్ఐ బోనగిరి గణేష్, మాదాని నవీన్, మహిళల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



భువనగిరి కలెక్టరేట్ : భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల మల్లేష్ మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో ముందుండాలని కోరారు. సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా యువకులకు పతంగులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు తోటకూర నాగరాజు, ముడుగుల రామ్ చందర్, దయ్యాల ప్రమోదు, తోటకూర రమేష్, ఉపేందర్,





రాజు, దయ్యాల యశ్వంత్, నరసింహ రాకేష్, జిట్టా శివ యువకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని ఖైతాపురం గ్రామంలో కెపిఎల్-3 టోర్నమెంట్ ఖైతాపురం ప్రీమియర్ లీగ్-3 పేరుతో గ్రామంలో బుధవారం బహుమతులను ప్రదానం చేశారు. దీనికి సహకరించిన మొదటి బహుమతి ఆరెంజ్ డ్రిల్లింగ్ టీం సభ్యులు సురేందర్ రెడ్డి, రెండోవ బహుమతి గోపి మహేష్ గౌడ్, టీం స్పాన్సర్లుగా గోపి ప్రభాకర్, లింగేశ్వర్ రెడ్డి, లింగస్వామి, ఉపేందర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, షీల్డ్ దాతగా మధు సుధాన్ రెడ్డి, టెంట్ హౌస్ దాతగా కందకట్ల వెంకట్ రెడ్డి, గ్రౌండ్ కీలింగ్ దాతగా గుడ్డేటి ప్రవీణ్ సహకరించడం జరిగింది. కెపిఎల్ -3 టోర్నమెంట్ మొదటి బహుమతిని రూ.50,116 ఈగల్ స్క్వాడ్ టీం స్పాన్సర్ మరియు టీం ప్లేయర్ లోకి అందజేశారు. రెండోవ బహుమతిగా రూ.30,116 ఆర్ బీ స్ట్రైకర్ స్పాన్సర్ల, టీం సభ్యులు దక్కించుకున్నారు.

నార్కట్‌పల్లి : పట్టణ కేంద్రంలో ఎస్సీ కాలనీలో సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మాట్లాడుతూ క్రీడలు మహిళలలో మానసిక, శారీరక, ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఆమనగంటి ఐలయ్య, యనమల శ్రీను, ఈసం మల్లయ్య,అరుణ జ్యోతి, అండాలు, పూలమ్మ, పద్మ,జ్యోతి, మహిళలు పాల్గొన్నారు.



గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-చిట్యాల

నార్కెట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెళ్లాంల గ్రామం నుండి చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామానికి టీఎస్ 05 ఈ పి9357 నెంబర్ గల బజాజ్ బైక్ పై మాసి స్వామి వయసు 33 సంవత్సరాలు నడుపుకుంటూ వెళుతుండగా చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బైకు వెనక నుండి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో స్వామి తల పగిలి అక్కడికక్కడే మృతి చెందగా మృతుడి భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఐఓ కే మల్లయ్య తెలిపారు.

మహిళల్లో ప్రతిభను వెలికితీసేందుకు ముగ్గులు దోహదం

- ఐద్వా జిల్లా నాయకురాలు బట్టుపల్లి అనురాధ



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మహిళల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని ఐద్వా జిల్లా నాయకురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం మండలంలోని చెమిర్యాల గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను మల్లెపల్లి లలిత తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అనురాధ మాట్లాడారు. మహిళలు వంటింటికే పరిమితం కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, మండల కార్యదర్శి దొడ యాదిరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, సిపిఐఎం నాయకులు సురవి కృష్ణమూర్తి, దొల జంగయ్యసురివి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తవ్వే కొద్ది అక్రమాలు !

- ఇంటెలిజెన్స్ ఎస్పీ అవినీతి బాగోతం
- సుదీర్ఘకాలంగా తిష్ట.. అక్రమాలకు తెర
- రిపోర్ట్‌ల పేరిట వసూళ్లు.. సిబ్బంది వద్ద అప్పులు
- వెలుగులోకి అక్రమాలు.. డీజీపీ ఆఫీస్‌కు అటాచ్
- చర్యలకు ఉన్నతాధికారులు సిద్ధం

నవతెలంగాణ -నల్లగొండ

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్ననల్లగొండ, సూర్యాపేట జిల్లాల ఇంటెలిజెన్స్ మహిళా ఎస్పీ అక్రమాలు తవ్వేకొద్ది వెలుగులోకి వస్తున్నాయి. ఏడేళ్లుగా ఒకే చోట పని చేస్తూ మేము చెప్పిందే శాసనమని, ఆ శాఖలో పనిచేస్తున్న వారిలో నలుగురిని ఒక టీంగా ఏర్పాటు చేసి అనినీతి అక్రమాలకు తెరలేపినట్లు సమాచారం. సిబ్బంది వద్ద అప్పుల రూపంలో లక్షల రూపాయలు తీసుకొని తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిసింది ఏ శాఖలో పోస్టింగ్ కు వేల రూపాయలు లంచంగా తీసుకోగా దీనికి తోడు రిపోర్టులు పేరుతో అక్రమ వసూళ్లు, పిడిఎస్, సీఎంఆర్ బియ్యం కుంభకోణం లో లక్షలు వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి. వీటితో పాటు మరికొన్ని అక్రమ దందా లలో వసూళ్ళ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందడంతో విచారణ చేపట్టిన అధికారులు ఆరోపణలు వాస్తవాలు అని తేలడంతో చర్యలకు ఉపక్రమించారు. తక్షణమే ఆమెనుడీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతుంది. కాగా ఒకట్రెండు రోజుల్లోనే ఆమెపై సస్పెన్షన్ వేటు పడే అవకాశం ఉన్నట్లు సమాచారం.

- మచ్చుకు కొన్ని అక్రమాలు....

పోలీసు శాఖతోపాటు ఇతర శాఖల కింది స్థాయిఅధికారుల పనితీరుపై మీ ఉన్నతాధికారులకు రిపోర్ట్‌లు ఇస్తామని బెదిరిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఈ నలుగురికి సంబంధించిన గతంలో ఏఆర్‌లో పనిచేసిన సమయంలో డబుల్ టీఏ క్లెయిమ్ చేశారన్న ఆరోపణలతో అధికారులు పీపీఐ ఇవ్వడంతో దానిని సర్వీస్ బుక్‌లో లేకుండా చించి వేసినట్లు ఆరోపణలు ఉన్నట్లు సమాచారం.సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలోసీఎంఆర్ బియ్యం దందాలో రూ.200కోట్ల మేరకు కుంభకోణం జరగగా ఆ కేసు విచారణ చేసిన ఎస్ఐ ద్వారా ఆ అధికారి సుమారు రూ.12లక్షల మేరకు వసూలుచేసినట్లు సమాచారం.సూర్యాపేట జిల్లాలో జరిగిన పీడీఎస్ బియ్యందందాలో ముగ్గురిని అరెస్ట్ చేయగా ఆ కేసులో ప్రధాన నిందితుడి వద్ద రూ.6లక్షల వరకు ఓ కానిస్టేబుల్ ద్వారా వసూలు చేసినట్లు సమాచారం.సూర్యాపేట జిల్లాలోని నేరేడుచర్లలో ఒక ఫీల్డ్ ఆఫీసర్ అవినీతిపై రిపోర్ట్ ఇస్తానని బెదిరించి అతనికి చెందిన 200గజాల



ప్లాట్‌ను తక్కువ ధరకు రూ.10లక్షలకే తన తల్లిపేరు మీద రాయించుకున్నట్లు సమాచారం.

మిర్యాలగూడ డివిజన్లో పోలీసులు అధికారి వద్ద 14 లక్షల రూపాయల వరకు అప్పుగా తీసుకొని ఇంకా డబ్బులు కోసం వేధిస్తుండగా ఆ విషయం అధికారి భార్యకు తెలియడంతో ఆమె ఎస్పీని నిలదీసింది. డబ్బులు వెంటనే ఇవ్వాలని లేకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తారని బెదిరించడంతో ఎనిమిది లక్షల వరకు తిరిగి చెల్లించినట్లు సమాచారం ఇంకా 6 లక్షలు వరకు ఇవ్వాల్సి ఉండగా డబ్బులు అడుగుతున్నాడని కోపంతో ఆ పోలీసు అధికారిపై తన సమీప బంధువు పత్రికలో వ్యతిరేక వార్తలు రాయిస్తున్నట్లు పోలీసులు గుసగుసలాడుకుంటున్నారు. రెండు జిల్లాలలో పనిచేసే కిందిస్థాయి సిబ్బంది వద్ద అప్పుల రూపంలో సుమారు 13 లక్షల రూపాయల వరకు తీసుకొని తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు సమాచారం. పైగా పోస్టింగ్ కోసం 50వేలు చొప్పున వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

ప్రతి జిల్లాకు రూ.35వేల చొప్పున నల్లగొండ,సూర్యాపేట జిల్లాలకు కలుపుకొని రూ.70వేల చొప్పున ఎస్ఆర్ అమౌంట్ మంజూరు కాగా ఐదు సంవత్సరాల నుంచి లక్షల రూపాయలుసొంతంగా వాడుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.సూర్యాపేట జిల్లాలో ఆరు విలువైన ప్లాట్‌లు, నల్లగొండ జిల్లాలో ఐదు విలువైన ప్లాట్లు ఉండడంతోపాటూ కోటిన్నరతో పెద్ద హోటల్‌ను నిర్మించుకొని హోటల్కు ఇంటికి అవసరమైన నిత్యవసర వస్తువులు సిబ్బంది దారిని వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఆ శాఖలోని కిందిస్థాయి అధికారిని, అతని స్నేహితుడి సహకారంతో అధికారులను బెదిరించి హోటల్‌కు అవసరమైన డ్రైఫ్రూట్స్, నిత్యావసర సరుకులు ప్రతి నెలాసమకూర్చుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.అదేవిధంగా ప్రతివారం 8కేజీల నాన్‌వెజ్‌ను ఇవ్వాలనే నిబంధనను ఖచ్చితంగా అమలు చేస్తున్నట్లు సమాచారం.

రిపోర్ట్ విషయంలో సూర్యాపేటలో రైటర్ల నుంచిరూ.లక్ష వరకు తీసుకున్నట్లు సమాచారం. ఓ కానిస్టేబుల్ వద్ద విలువైన ప్లాట్లు తక్కువ ధరకు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండానే తన తల్లి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకొని ఆ డాక్యుమెంట్ ద్వారా ద్వారా భద్రత స్కీం కింద 35 లక్షల రుణం పొందినట్లు సమాచారం. ఆ బాధితుడికి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం.

మిర్యాలగూడ డివిజన్ ఓ పోలీస్ అధికారి ప్రజలతో వాహనాన్ని కడిగిస్తున్నాడని వీడియో వాట్సాప్ గ్రూపుల్లోవైరల్ కావడంతో అతన్ని పిలిపించి రిపోర్ట్ రాస్తానని బెదిరించి అతని నుంచి రూ.50వేలు తీసుకున్నట్లు సమాచారం.ఆయుర్వేదిక్ మందులు తయారు చేసే తన అన్న వద్దకు సిబ్బంది నుంచి ప్రతి వారం ఒకరు చొప్పున రెండు బస్తాల నిమ్మకాయలను తేవాలని, వాటిని రసంగా చేసి 20 లీటర్లు వరకు పంపిస్తున్నట్లు సమాచారం.హోటల్‌కు, ఇంటికి కావాల్సిన సామాన్లు వసూలు చేసి వారానికి ఒకసారి తన ప్రభుత్వ వాహనం ద్వారా తరలిస్తున్నట్లు సమాచారం.

నేడు పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-రామన్నపేట



నైజాం, రజాకార్ల, భూస్వామ్య దోపిడీకి ఎదురు నిలిచి కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య నడయాడిన శోభనాద్రిపురం గ్రామంలో నేడు (ఈ నెల 16న) సీపీఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో నెలకొల్పబోయే పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహావిష్కరణకు, కొండకింది శ్రీనివాస్‌రెడ్డి స్మారక నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు అన్ని పూర్తయినట్లు సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎండి రషీద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విగ్రహావిష్కరణకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళఆశయ్య, కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, ఇతర నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి మేధావులు, శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజలు, యువత, విద్యార్థిని, విద్యార్థులు, అభిమానులు, అభ్యుదయవాదులు, అందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట గ్రామ శాఖ కార్యదర్శి గోగు లింగస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పబ్బతి లింగయ్య, సంగిలింగస్వామి, బొడిగె వెంకటేష్, ముక్కాముల మల్లేష్, భీమ్ పాక ప్రశాంత్, వడ్లకొండ రమేష్, తాడూరి యాదగిరి తదితరులున్నారు. బహిరంగ సభ స్థలాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లేల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం బుధవారం పరిశీలించారు. వారి వెంట పార్టీ మండల కమిటీ సభ్యులు ఎండి రషీద్, నాయకులు పబ్బతి లింగయ్య గ్రామ శాఖ కార్యదర్శి గోగు లింగస్వామి, నాయకులు కొమ్ము అంజయ్య, సంగి లింగస్వామి, ముక్కాముల మల్లేష్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్‌కు సత్కారం



నవతెలంగాణ-రాజపేట

మండలంలోని చల్లూరు గ్రామంలో బుధవారం కురుమ, యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా క్యామ మల్లేశం పాల్గొన్నారు. బీఆర్ఎస్ మండల పార్టీ పక్షాన సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మండల ఉపాధ్యక్షుడు ఎర్రగోకుల జస్వంత్, పల్లె సంతోష్, వీరేశం మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య ,అంకతి సుదర్శన్, ఆకిరెడ్డి నరసయ్య, గుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య, ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాలకు మద్దతు ఇవ్వండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-చండూర్

ప్రజా సంఘాల కు మద్దతుగా ఉండి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు. బుధవారం గట్టుప్పల మండల కేంద్రంలో ప్రజా సంఘాల సభ్యత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో రైతు వ్యతిరేక చట్టాలకు చట్టాలకు వ్యతిరేకంగా నిలబడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు భాగంగారైతు భరోసా,రుణమాఫీ రైతు ఖాతాలో జమ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇల్లు లేని వారికి ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వికలాంగులకు వృద్ధాప్య పింఛన్లు, చేనేత కార్మికులకు,గీత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగాగ్రామాల్లో ఉన్నటువంటి నిరుపేదలకుభూ పంపిణీ కార్యక్రమం కూడా చేయాలని,ఏ గ్రామాల్లో ప్రభుత్వ భూమి బంజారా ఉన్నాయో గుర్తించి, భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, కక్కునూరి నగేష్, ఖమ్మం యాదగిరి, కర్నాటి వెంకటేశం,కర్నాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భూమిలేని పేదలందరికీ రూ.12వేలు వర్తింపజేయాలి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

11వ వార్డు లో మహిళల కు కబడ్డీ పోటీలు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12000 ఇస్తామన్న హామీని భూమిలేని పేదలందరికీ వర్తింపచేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కీర్తిశేషులు బద్దం చంద్రయ్య జ్ఞాపకార్థం పట్టణంలోని 11వ వార్డు అర్బన్ కాలనీలో మహిళా కూలీలకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా వ్యవసాయ కూలీలకు 12000 ఇస్తామని ప్రకటించిన పథకాన్ని పట్టణంలో నివాసముంటున్న భూమిలేని పేదలందరికీ ఉపాధి హామీ జాబ్ కార్డు సంబంధం లేకుండా వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళల కబడ్డీ పోటీలకు బహుమతి దాత దండంపల్లి లక్ష్మణ్ , సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, వ్యకాస పట్టణ ఉపాధ్యక్షురాలు వడ్డే ధనమ్మ ,సహాయ కార్యదర్శి మొగిలిపాలెం ఇందిరా, హమాలీ యూనియన్ నాయకులు దూదిమెట్ల వెంకన్న , కంకణాల రఘునాథ్ రెడ్డి, వడ్డే రాంరెడ్డి, స్వాతి, ఇందిరా, విజయ, భాగ్యమ్మ, గీత, రమాదేవి, కవిత, లింగమ్మ, రేణుక, లక్ష్మి, స్వాతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు

నవతెలంగాణ-అడ్డగూడూరు



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో ఎస్-ఎస్‌సి 2015 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు ప్రారంభించారు. ఈ క్రీడోత్సవాలలో ముఖ్యఅతిథిగా అడ్డగూడూరు హెడ్ కానిస్టేబుల్ హమిద్ హాజరై మాట్లాడుతూ.. క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం క్యాలెండర్ ఎమ్మెల్యే ఆవిష్కరణ

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని చల్లూరు గ్రామంలో కురుమ సంఘం నూతన సంవత్సర క్యాలెండరును శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి బీఆర్ఎస్ పార్లమెంటు ఇన్‌చార్జి సభ్యులు క్యామ మల్లేశంల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు చెట్కూరి కుమార్ ,గుట్ట మండల మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, గుట్ట మండల జెడ్పీటీసీ అనురాధ, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గవ్వల నర్సింహులు, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, రాజాపేట మండల కురుమ సంఘం అధ్యక్షులు వస్పరి సుధాకర్, మండల జనరల్ సెక్రటరీ బింగి కర్ణాకర్, యాదగిరి గుట్ట మండల కురుమ సంఘం అధ్యక్షులు కవుడే మహేందర్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్, మండల కురుమ సంఘం సలహాదారులు మీస బాల మల్లయ్య, మండల నాయకులు, మాజీ సర్పంచ్ వంచ వీరా రెడ్డి, మదర్ డెయిరి డైరెక్టర్ గొల్లపల్లి రాం రెడ్డి, గాల్ రెడ్డి, సంఘం పెద్దలు, సంఘం జనరల్ సెక్రటరీ మీస కృష్ణసంఘం కోశాధికారి దొడ్డి రాములు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎస్సై

నవతెలంగాణ -నార్కట్‌పల్లి



మండల కేంద్రంలోని కొండపాక గూడెంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కొండపాక గూడెం యూత్ ఆధ్వర్యంలో కెపిజిఎల్-7 క్రికెట్ పోటీలను నార్కట్పల్లి ఎస్సై క్రాంతి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ తిరుగు రవి యాదవ్, మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ దాసరి శివరాజ్, తిరుగుడు నగేష్, మామిడి సుధాకర్ రెడ్డి, దాసరి శివ, మేక చందు, వరప్రసాద్ ,సాయి, రాజిరెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మోహన్ రెడ్డి మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డుకు చెందిన కందిమల్ల వెంకటరెడ్డి తండ్రి మోహన్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం కాంగ్రెస్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుడిమిడి శ్రీనివాస్, స్థానికులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుకు నేటి నుంచి క్షేత్ర పరిశీలన

నవతెలంగాణ -శాలిగౌరారం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇళ్ల పథకాలను అమలు చేయుటకు నేటి నుంచి ఈ నెల 20 వరకు గ్రామాల్లో అన్ని శాఖల అధికారులు క్షేత్ర పరిశీలన చేయాలని మండల ప్రత్యేక అధికారి మాన్యానాయక్ కోరారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయం లో పథకాల అమలు పై వివిధ శాఖల అధికారుల తో ఎంపీడీఓ సుధాకర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మాన్యానాయక్ మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి 25 వరకు గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేయాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ పి. యాదగిరి, ఎంపీడీఓ సుధాకర్,వ్యవసాయాధికారి సౌమ్య శృతి,ఎంపీవో అల్లూరి పద్మ,పంచాయితీ కార్యదర్శులు, ఏఈఓ లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామన్నపేట



మండలములోని ఎల్లంకి గ్రామ వీఆర్ఏ కర్రే యాదగిరి(70) అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక తహసీల్దార్ లాల్ బహదూర్ యాదగిరి భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం ప్రభుత్వం తరపున రూ.20 వేలు నగదును ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది, వీఆర్ఏలు ఉన్నారు.

నేటి నుండి రైతు భరోసా కోసం క్షేత్రస్థాయి పరిశీలన



నవతెలంగాణ నకిరేకల్

ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల కోసం క్షేత్రస్థాయి పరిశీలన చేయనున్నట్లు మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్ కిరణ్ కుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా కార్యక్రమం కింద పరిశ్రమలు, రాళ్లు, గుట్టలు, ప్రభుత్వం పరిధిలో ఉన్న ప్రాజెక్టు భూమికి సంబంధించిన భూములను తొలగించనున్నట్లు తెలిపారు. నకిరేకల్ మండల వ్యాప్తంగా 566 మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారని, అర్హుల జాబితాను రూపొందించేందుకు మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో క్షేత్రస్థాయి పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని నిరుపేదలు ఉపాధి హామీ కార్డు కలిగి ఉండి 2023- 24 సంవత్సరంలో 20 రోజులు పని చేసిన వారై ఉండాలన్నారు. ఈ పరిశీలనలో అర్హులను గుర్తించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం మొదటి ప్రాధాన్యతలో వితంతువులు, నిరుపేదలను గుర్తించనున్నట్లు తెలిపారు. ఈ పథకాలకు సంబంధించి ఈ నెల 21 నుండి 24 వరకు ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి లబ్దిదారుల జాబితాకు ఆమోదం పొందనున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా పరిశీలన కోసం నాలుగు బృందాలు పర్యటిస్తాయన్నారు. తహసిల్దార్ జమీరుద్దీన్ మాట్లాడుతూ ఈనెల 16న చందంపల్లి, వల్లభాపురం, గొల్లగూడెం, మండలాపురం, తాటికల్, తేట్లకుంట, 17న కడపర్తి, నరసింహపురం, పాలెం, మర్రూరు, 18న అడవి బొల్లారం, గోరింకలపల్లి, మోదిని గూడెం, మంగళ పల్లి, ఒగోడు, నడిగూడెం, 20న నకిరేకల్, నెల్లిబండ, నోముల, చందుపట్ల గ్రామాలలో రైతు భరోసా క్షేత్రస్థాయి విచారణ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు హరిత, ఐ సి డి ఎస్ సీడీపీఓ అంజు అస్రం, మండల వ్యవసాయ అధికారి జానీమియా, ఎపీఓ రమణయ్య, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విశ్లేషణాత్మక కథనాలతో ప్రజల్లో..

నవతెలంగాణకు మంచి గుర్తింపు తీసుకురావాలి



నవతెలంగాణ-మునుగోడు

నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలలో అనేక విశ్లేషణాత్మక కథనాలు అందించి ప్రజలలో నవతెలంగాణ కు మంచి గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని వెదిరె పూలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ వెదిరె మెగా రెడ్డి , ఆలయ కమిటీ చైర్మెన్‌వెదిరె విజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో తమ నివాసం వద్ద నవతెలంగాణ దినపత్రిక క్యాలెండర్ ను గ్రామ ప్రజలతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఒక్క చిరా చుక్క వందమంది మెదళ్లను తొలిచే విధంగా గ్రామాలలో మేలుకున్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రజలకు, ప్రభుత్వానికి నవతెలంగాణ దినపత్రిక హారతిగా కథనాలను రాయాలని అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలను వెలికితీయడంలో నవతెలంగాణ శ్రమిస్తుందని అన్నారు . భవిష్యత్తులో మరెన్నో కథనాలను ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రచురించాలని కోరారు. ప్రజలకు ఉపయోగపడే కథనాల నుంచి ప్రజల మనలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోయపర్తి లింగయ్య, జీడిమడ్ల నరసింహ,జీడిమడ్ల దశరథ, బోయపర్తి సంజీవ, శ్రీను, వెంకటేష్, సురేష్, నరేష్ , గణేష్, హరికృష్ణ, చింటూ, రాకేష్, మనీ, సాయి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలుర) నకిరేకల్, నందు 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డి బాలోజి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 1 లోపు ఆన్లైన్లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.. 5వ తరగతితో పాటు, 6,7,8,9 తరగతులలోమిగిలిన సీట్లకు కూడా దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకోవటానికి కులము, ఆదాయం, ఆధార్ నంబర్, ఫోటో, బర్త్ సర్టిఫికెట్స్‌తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు ఉంటుందని తెలిపారు. https://tgcet.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కనుకుంట్ల నర్సిరెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో గ్రామ ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.20 వేల ఆర్థిక సాయాన్ని నర్సిరెడ్డి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మొటే మల్లయ్య, ఉపాధ్యక్షుడు ఐలయ్య, కన్వీనర్ సంతోష్ రెడ్డి, యాదయ్య, సత్తయ్య, లింగస్వామి, సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండల పరిధిలోని గుజ్జ గ్రామ హైస్కూల్లో 2002-03 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. చౌటుప్పల్‌లోని తంగేడు వనంలో పూర్వ విద్యార్థులు అందరూ ఒక చోట కలుసుకొని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వేదికపై పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. పూర్వ విద్యార్థులు చదువుకునే సమయంలో గురువులు చెప్పిన మంచి మాటలను ఒక్కొక్కటి నెమరు వేసుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి గుర్తుండే విధంగా జ్ఞాపికలను అందించారు.

సరిపురంలో సీసీ కెమెరాలు ఏర్పాటు



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యూనియన్ బుధవారం స్థానిక ఎస్సై పి.మల్లయ్యను కలిసి తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వారిని అభినందించారు. ఆధ్వర్యంలో గ్రామంలో నాలుగు సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మోటే మల్లయ్య, ఉపాధ్యక్షులు గండికోట ఐలయ్య, కన్వీనర్ సంతోష్ రెడ్డి, సభ్యులు సత్తయ్య, యాదయ్య, లింగస్వామి, పరమేష్, కృష్ణ తదిరులు పాల్గొన్నారు.

సంక్రాంతి కబడ్డీ క్రీడాపోటీలు

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండల పరిధిలోని మానయ్‌కుంట గ్రామంలో సంక్రాంతి క్రీడోత్సవాల్లో భాగంగా సాహు మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి గ్రామీణ ద్వితీయ కబడ్డీ క్రీడోత్సవాలను కమిటీ సభ్యులు: అధ్యక్షులు ఎడ్ల హరీష్, బోడవాసు, బోడపల్లి, చిప్పలపెల్లి చరణ్, బోడ విష్ణు తో కలిసి కాంగ్రెస్ నాయకులు సహకారంతో క్రీడలను ప్రారంభించారు. బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్, రాచకొండ సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులలో ఉన్న నైపుణ్యతను వెలికి తీయడానికి సాహూ మహారాజ్ యూత్ కమిటీ వాళ్ల క్రీడలను ప్రోత్సహిస్తున్నందున వారిని కొనియాడారు. క్రీడల వల్ల యువకులలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. కులమత బేధాలు లేకుండా యువకులందరూ క్రీడల్లో పాల్గొనాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన క్రీడాకారులు, మా నాయకుంట గ్రామ యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మునగాల



సంక్రాంతి పండుగ సందర్భంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలకోవ జగన్నాధపురం గ్రామాల్లో మంగళవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలకోవ గ్రామంలో అత్యధికంగా వెయ్యిమంది మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. జగన్నాధపురంలో కూడా మహిళలు ఉత్సాహంగా ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. కలకోవ పోటీల్లో గెలుపొందిన మహిళలకు పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, జగన్నాధపురంలో విజేతలైన వారికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వారి సంస్కృతి సంప్రదా యాలను కాపాడ వల్సిన బాధ్య త బావి తరాలపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయ లక్ష్మీ,మహిళా సంఘం నాయకురాలు ఎస్‌కె.ఖాజాబీ, మండవ శాంతి, మండవ వెంకటాద్రి, వీరబో యిన వెంకన్న, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిశోర్, ముత్తయ్య పాల్గొన్నారు.

సమర్థవంతంగా సర్వే చేయాలి: డిప్యూటీ సీఈఓ

నవతెలంగాణ-మునగాల



సాగుకు యోగ్యంకాని భూముల వివరాల సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని డిప్యూటీ సీఈఓ మండల ప్రత్యేక అధికారి శిరీష తెలిపారు. బుధవారం తహసీల్దారు కార్యాలయంలో రైతు భరోసా పథకంపై వ్యవసాయ విస్తరణ అధికారులు. రెవిన్యూ సిబ్బంది. పంచాయితీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలంలేని ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సర్వే గురించి గ్రామపంచాయతీ వారిగా సర్వే చేపట్టాలన్నారు. ఈ నెల16నుండి 20వ తారీ కు వరకు సర్వే బృందాలు గ్రామా ల్లో పరిశీలన చేస్తారని చెప్పారు. ఈ సర్వేకు అన్ని గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, ఎఓ రాజు, మండల సర్వేయర్ సరిత, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధి పథకాల అమలుపై సమీక్ష సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు మండల అభివృద్ధి పథకాల అమలుపై ఎంపీడీవో కార్యాలయంలో, బుధవారం మండల అభివృద్ధి అధికారి సత్య ఆంజనేయ ప్రసాద్ అధ్యక్షతన, జిల్లా వ్యవసాయ అధికారి మండల అభివృద్ధి ప్రత్యేక అధికారి గోపాల్ మండలంలోని వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. తాహసీల్దార్ అంజిరెడ్డి హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు కొరకు, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ గ్రామాలలో ప్రత్యేక అధికారులు వేగవంతం చేయాలని సూచించారు. పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన రేగట్టే మల్లికార్జున్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండలంలోని చెరువుగట్టు ఆవాస గ్రామం గుమ్మల్ల బావికి చెందిన పిట్టల నాగయ్య కుమార్తె కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్గాబాలకృష్ణ, బండమీది లింగస్వామి వనం రాజు ,వంశీ ,శివ ,మనోహర్, శ్రీకాంత్ ,చరణ్, పిట్టల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం చోల్లేరు బుదవారం, వడ్లకొండ ఎల్లమ్మ, కొక్కలకొండ రమ్మక్క అనారోగ్యంతో మృతి చెందడంతో వారి అంత్యక్రియల్లో పాల్గొని వారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాల రాజుగౌడ్, మాజీ ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ, డైరెక్టర్ గడ్డమీది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే.. యాదగిరిగుట్ట మండలం సైదాపురంలో బుధవారం ఎలికంటి సిద్ధమ్మ ఆనారోగ్యంతో మరణించగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆమె పార్థీవ దేహానికి నివాళులర్పించారు.

యువతకు ఆత్మస్థైర్యం నింపడానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-మర్రిగూడ



యువతకు ఆత్మస్థైర్యం నింపటానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని ఇందుర్తి,మేటి చందాపురం గ్రామంలో డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యువతకు కబడ్డీ,క్రికెట్ పోటీలు నిర్వహించారు. బుధవారం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, యువత చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని,క్రీడలు వ్యక్తుల మధ్య స్నేహ సంబంధాలను మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగకు తమ గ్రామంలో యువతను ఉత్తేజపరిచేందుకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుం దని, అందుకు సహకరిస్తున్న యువజన సంఘాల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములై చేయూతనివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ యాసిన్ అయితగోని,అశోక్ గౌడ్, గుల్లి నరసింహ, అయితగోని గణేష్ గౌడ్,అయితగోని యాదగిరి గౌడ్, అనంతల వెంకటేష్ గౌడ్,ఎండి మౌలాలి, ఎండి ఉసేన్, పగిళ్ల లింగయ్య, మాన్ కుమార్, మానుపాటి శ్రీశైలం, లపంగి సాయి, యనమల్ల మల్లయ్య, గిరి యాదయ్య, చేపూరి స్వామి, పదం శివశంకర్, గిరి, బంటి, అయితగోని చిన్న, ఊరి పక్క రాజు తదితరులు పాల్గొన్నారు.



యువత క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-మునుగోడు

గ్రామాలలోని యువత క్రీడలలో రన్నించినప్పుడే గ్రామాలకు మంచి గుర్తింపు లభిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఇప్పర్తి గ్రామంలో బిజెపి నాయకులు గోలి లింగస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పెంబల్ల జానయ్య , జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణు కుమార్ , జిల్లా కార్యదర్శి బొడిగ అశోక్ , కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవన మధుసూదన్ రెడ్డి , రాష్ట్ర నాయకులు మాస శ్రీనివాస్ , బీజేవైఎం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు , బిజెపి జిల్లా నాయకులు మహేశ్వరం గాలయ్య, మండల ఉపాధ్యక్షులు చెల్లాటి బ్రహ్మచారి , కర్నాటి శేఖర్ , బక్క యాదయ్య , దళిత మోర్చా మండల అధ్యక్షుడు పందుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మునుగోడు

గ్రామాలలో కంటి సమస్యతో బాధపడుతున్న వారికి కట్టి సమస్యలను పరిష్కరించాలని లక్ష్యంతో ఈనెల 19 న కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక క్యామ్ కార్యాలయంలోనిర్వహించే శంకర కంటి



ఆసుపత్రి, ఫీనిక్స్ ఎ.ఫాండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు, చండూరు, గట్టుపల మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ కోరారు. బుధవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ కంటి చూపు సమస్యతో బాధపడుతున్న మండలంలోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల నుండి వైద్య శిబిరానికి వచ్చేవారికి ఉచిత బస్సు సౌకర్యం ఉంది అని తెలిపారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్ సౌకర్యం ఉంది అని అన్నారు.వైద్య శిబిరానికి వచ్చే ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు తీసుకురావాలని కోరారు.



క్రికెట్ పోటీల్లో సత్తా చాటిన సీఐ టీం

నవతెలంగాణ-మర్రిగూడ

సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని ఇందూర్తి గ్రామంలో బుధవారం జరిగిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ టీ సత్తా చాటి ప్రథమ బహుమతిని కైవాసం చేసుకుంది.ఈ సందర్భంగా సిఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,వ్యక్తుల మధ్య స్నేహ పూర్వక వాతావరణాన్ని కల్పిస్తాయని అన్నారు.ప్రస్తుతం యువత గంజాయి మత్తు,ఆన్లైన్ క్రీడలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకొని తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చుతున్నారని,యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుతోపాటు, క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించి, యువతను ప్రోత్సాహ పరుస్తున్న ఇందూర్తి గ్రామ పెద్దలకు, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్, కుంభం సురేందర్ రెడ్డి, ఎంపీటీసీ ఊరు పక్క నగేష్, అశోక్ గౌడ్, గణేష్ గౌడ్, యాదగిరి గౌడ్, అనంతల వెంకటేష్ గౌడ్, గిరి యాదయ్య, ఏర్కొండ అబ్బయ్య, గుల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన రసమల్ల నరసయ్య ఇటీవల మరణించడంతో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు రాపోలు లక్ష్మారెడ్డి 50 కిలోల బియ్యం అందజేశారు. అదేవిధంగా చాలా దేశాయిరెడ్డి వారి కుటుంబానికి రూ.2 వేలు ఆర్థిక సాయం వేరువేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జూకంటి వీరయ్య, కాలే నరసింహులు, జూకంటి ప్రవీణ్‌కుమార్, బాల మల్లేశం, దామోదర్‌రెడ్డి, కొండల్ రెడ్డి, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సంక్రాంతి పండగా సందర్భంగా అడ్డగూడూరు మండలం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు విజయవంతంగా ముగిశాయి. పోటీలో పాల్గొని విజేత లుగా నిలిచిన మహిళలకు టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల పార్టీ అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్, అడ్డగూడూరు పీఏసీఎస్ చైర్మెన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు నిమ్మనగోటి జోజి, పాశం సత్యనారాయణ శ్రీనివాస్ రెడ్డి, మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమయ్య, టిపిసిసి రాష్ట్ర నాయకులు బాలెంల సైదులు, బిసి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప హాజరయ్యారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి రామిరెడ్డి, మహిళ విభాగం నాయకులు దాసరి వీరలక్ష్మి, మాజీ సర్పంచ్ గుత్తా వినోద,బువ్వమ్మ,రాపాక గ్రామ శాఖ అధ్యక్షులు పరశురాములు,వెల్లేవి గ్రామ శాఖ అధ్యక్షులు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.